News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :178 | ఖమ్మం | గురువారం, ఆగస్టు 15, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# రాష్ట్రాన్ని అగ్రప్రధాన నిలుపుదాం





- 151 నుంచి 11కు వైకాపా పతనం.. ఓ పాఠం
- గ్రామస్థాయి కార్యకర్తలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- ఇంటింటా జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపు

సీకే న్యూస్ హైదరాబాద్ : దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 2047 నాటికి వందేళ్లు పూర్తికానున్న నేపథ్యంలో అప్పటి వరకూ రాష్ట్రంలో అధికారంలో ఉండి ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలపాలని పార్టీ శ్రేణులకు తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. నిత్యం ప్రజల్లో ఉంటూ, వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం చూపాలని పిలుపునిచ్చారు. అలా చేయకపోవడంతోనే 2019 ఎన్నికల్లో 151 సీట్లు గెలిచిన వైకాపా.. నేడు 11 స్థానాలకు పరిమితమై కోలుకోలేని స్థితికి వెళ్లిందని గుర్తుచేశారు. అందుకే 1995లో తన పాలనను గుర్తు చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో గాడి తప్పిన రాష్ట్రాన్ని, పాలనను మళ్లీ బాగుచేయాలనే బలమైన సంకల్పంతో, ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి కార్యకర్తలతో బుధవారం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. 'ప్రజలిచ్చిన అధికారాన్ని రాష్ట్రాభివృద్ధికి వినియోగించాలి కానీ, తప్పులు చేయకూడదు. పొలిటికల్ గవర్నెన్స్‌ను దుర్వినియోగం చేస్తే ప్రజలు ఇష్టపడరు. మనం చేసే మంచి పనులే మనతో ఉంటాయి. ఎన్నికల హామీ మేరకు అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ముందడుగు వేశాం. దేశంలోనే తొలిసారి నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టాం' అని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

### త్వరలోనే ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్

గత ప్రభుత్వం ఇసుక, మద్యంలో భారీగా దోచుకుందని చంద్రబాబు మండిపడ్డారు. 'ఈ ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా ఇసుక అందిస్తోంది. నది నుంచి ఇసుక తీయడానికి, సీనరేజ్, రవాణా ఖర్చులు తప్ప అదనంగా రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. త్వరలోనే అన్ని సచివాలయాల్లో ఆన్‌లైన్ ద్వారా

వివరాలు 2లో..

# ట్రిలియన్ డాలర్ల తెలంగాణే లక్ష్యం

మా పోటీ ప్రపంచంతోనే.. పొరుగు రాష్ట్రాలతో కాదు..

హైదరాబాద్ వంటి పారిశ్రామిక అనుకూల నగరం ఎక్కడా లేదు

కాగ్నిజెంట్ నూతన ప్రాంగణ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి



సీకే న్యూస్ హైదరాబాద్ :తెలంగాణ పోటీ పొరుగు రాష్ట్రాలతో కాదని.. ప్రపంచంతోనే అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారగానే.. ఇక్కడి నుంచి పెట్టుబడులు అక్కడికి తరలిపోతాయనే చర్చను కొందరు ప్రారంభించారని, కానీ తమ పోటీ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులతో కాదని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. హైదరాబాద్‌లోని కోకాపేటలో 'కాగ్నిజెంట్ టెక్నాలజీస్' నూతన ప్రాంగణాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ వంటి పారిశ్రామిక అనుకూల నగరం ప్రపంచంలోనే మరెక్కడా లేదన్నారు. పరిశ్రమలు, సంస్థలకు ఇక్కడ తగినంత భద్రత లభిస్తుందని, నిపుణులైన యువశక్తికి తెలంగాణలో కొదవ లేదని ధీమా వ్యక్తం చేశారు. 'ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా

వివరాలు 2లో..

## జగన్ ఇక అధికారంలోకి రాడు

- జగన్ పై ధ్వజమెత్తిన షర్మిల
- మళ్లీ అధికారంలోకి వచ్చి మోసం చేయడానికా? అంటూ ఆగ్రహం
- వైసీపీ విశ్వసనీయత కోల్పోయిన పార్టీ అంటూ విమర్శలు



ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురా లు వైఎస్ షర్మిల తాజా రాజకీయ అంశాలపై స్పందించారు. జగన్ మళ్లీ అధికారంలోకి ఎందుకు రావాలి? మళ్లీ రూ.10 లక్షల కోట్లు అప్పుచేయడానికి అధికారంలోకి రావాలా? అని విమర్శించారు. "ఎందుకు రావాలి మళ్లీ అధికారంలోకి?

వివరాలు 2లో..

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాల్లో హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే

తదుపరి నియామకాలను ఆపలేమని స్పష్టీకరణ

ప్రతివాదులకు నోటీసులు.. విచారణ వాయిదా



సీకే న్యూస్ హైదరాబాద్ :గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై తెలంగాణ హైకోర్టు ఈ ఏడాది మార్చి 7వ తేదీన ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు బుధవారం స్టే విధించింది. దాసోజు శ్రవణ్‌కుమార్, కుర్రా సత్యనారాయణలను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమించాలంటూ గత భారాస ప్రభుత్వం 2023 జులైలో చేసిన సిఫార్సులను అప్పటి గవర్నర్ రద్దు చేయడం,

వివరాలు 2లో..

## రాష్ట్రానికి రూ.36 వేల కోట్ల పెట్టుబడులు

అమెరికా, దక్షిణ కొరియాల్లో 25 కంపెనీలతో ఒప్పందాలు

సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన విజయవంతం

ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడి



సీకే న్యూస్ హైదరాబాద్ :"ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బృందం విదేశీ పర్యటన విజయవంతమైంది. పెట్టుబడుల లక్ష్య సాధనలో సరికొత్త రికార్డు నమోదైంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణకు భారీగా పెట్టుబడులు వెల్లువెత్తాయి. ఏకంగా రూ.31,502 కోట్ల పెట్టుబడులపై అమెరికాలో, రూ.4,500 కోట్ల పెట్టుబడులపై దక్షిణ కొరియాలో... మొత్తం 25 ప్రముఖ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. దాంతో తెలంగాణకు మొత్తంగా రూ.36 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయి" అని సీఎం కార్యాలయం వెల్లడించింది. సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా, దక్షిణకొరియా పర్యటనలను

వివరాలు 2లో..

## సంతకం చేశాకే ఇంటికి వెళ్లాలి...

ఏపీలో వెయిటింగ్ లో ఉన్న ఐపీఎస్ అధికారులకు డీజీపీ మెమోలు



- కూటమి సర్కారు వచ్చాక భారీ ఎత్తున ఐఏఎస్, ఐపీఎస్ లకు స్థానచలనం
- పలువురు వివాదాస్పద ఐపీఎస్ లను డీజీపీ ఆఫీసుకు అటాచ్
- వీరిలో కొందరు పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు అందుబాటులో లేని వైనం
- ఉదయం 10 నుంచి సాయంత్రం వరకు హెడ్ క్వార్టర్స్ లో ఉండాలంటూ మెమోలు

వివరాలు 2లో..

## రోజూ 1.05 లక్షల మందికి ఆహారం

పూటకు 35,000 మందికి.. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు

నేడు గుడివాడలో తొలి క్యాంటీన్‌ను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు




సీకే న్యూస్ హైదరాబాద్ :రాష్ట్రంలో గురు, శుక్రవారం ప్రారంభించే అన్న క్యాంటీన్లలో మూడు పూటలా కలిపి రోజూ 1.05 లక్షల మంది పేదలకు ఆహారం సరఫరా చేయనున్నారు. ఉదయం 35 వేల మందికి అల్పాహారం, మధ్యాహ్నం 35 వేలు, రాత్రి మరో 35 వేల మందికి ఆహారం అందించనున్నారు.ఒక్కొక్కరి నుంచి పూటకు రూ.5 చొప్పున నామమాత్రపు ధర వసూలు చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గుడివాడలో

వివరాలు 2లో..

# సీఎం సభకు వైరా రెడీ..

## రుణమాఫీ చెక్కులు పంపిణీ అక్కడే

- రూ. 2 లక్షల లోపు రుణమాఫీ చెక్కులు ఇవ్వనున్న సీఎం
- సీతారామా ప్రాజెక్టు 3 పంపులు ఒకే సారి ప్రారంభం
- ప్రారంభించనున్న సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి కోమటిరెడ్డి
- మధ్యాహ్నం వైరాలో భారీ బహిరంగ సభ
- అక్కడే రైతుల ఖాతాల్లోకి రూ. 2 లక్షలలోపు రుణమాఫీ డబ్బు విడుదల



చరిత్రాత్మకమైన రుణమాఫీ అంకం నేటితో పరిపూర్ణం కానుంది. రూ. 2 లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేయనున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఖమ్మం జిల్లా వైరా వేదికగా సాగే ఈ కార్యక్రమానికి అట్టహాసంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. భారీ వేదికను ఏర్పాటు చేశారు. ముువ్వన్నెలతో వేదికను తీర్చిదిద్దారు. రైతులు, కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేశారు.మ్మం జిల్లాలోని సీతారామా ప్రాజెక్టును రేపు ప్రారంభించనున్నారు. మూడు పంప్ హౌస్ లను

వివరాలు 2లో..

# ట్రిలియన్ డాలర్ల తెలంగాణే లక్ష్యం

**కుతుబ్ షాహీలు, నిజాంలు హైదరాబాద్‌ను నిర్మిస్తే.. బ్రిటిష్‌వారు సికింద్రాబాద్‌ను నిర్మించారు. 1992లో ఐటీ పరిశ్రమకు నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి శంకుస్థాపన చేస్తే.. ఆ తర్వాత వచ్చిన సీఎంలు చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి అభివృద్ధి చేసి సైబరాబాద్‌ను నిర్మించారు. ప్రస్తుత ప్రపంచ అవసరాలకు తగినట్లుగా.. మేము 'భవిష్యత్ నగరం (ఫ్యూచర్ సిటీ)' నిర్మించాలని అనుకుంటున్నాం.**
**సీఎం రేవంత్**

**- మొదటి పేజి తరువాయి**
తెలంగాణను నిలపాలనేది మా సంకల్పం. చైనా ప్లస్ 1 కంట్రీ కోసం ఆలోచిస్తున్న అమెరికా, దక్షిణ కొరియా తదితర దేశాలకు మేం నిర్మించే ఫ్యూచర్ సిటీ గమ్యస్థానమవుతుంది. మా చిత్తశుద్ధి ఏమిటో ఫ్యూచర్ సిటీ అభివృద్ధే నిరూపిస్తుంది" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల ద్వారా రాష్ట్రానికి రూ.36,000 కోట్ల పెట్టుబడులు, 30,750కి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. త్వరలోనే మరిన్ని ఒప్పందాలు కుదుర్చుకోనున్నాం. పెట్టుబడులకు సంబంధించి సమావేశాల కోసం ఇన్వెస్టర్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తాం. కాగ్నిజెంట్ విస్తరణకు ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉంటుంది, హైదరాబాద్‌లాగే కాగ్నిజెంట్ కూడా అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది. రాష్ట్రంలోనే అత్యధిక ఉద్యోగాలు కల్పిస్తున్న రెండో సంస్థగా గుర్తింపు పొందింది. ఫ్యూచర్ సిటీలోనూ కాగ్నిజెంట్ ప్రాంగణం ఏర్పాటు చేయాలి. తెలంగాణ యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించాలి. మెరుగైన పారిశ్రామిక విధానంతో వేగంగా రాష్ట్రాన్ని పురోగతిలోకి తీసుకెళ్లాలన్నది మా లక్ష్యం. అన్ని సౌకర్యాలు కల్పిస్తాం.. పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టుబడులకు ముందుకురావాలి" అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.
అమెరికా, దక్షిణకొరియా పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకొని వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి శంషాబాద్ విమానాశ్రయం వద్ద స్వాగతం పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు

**హైదరాబాద్‌కు ప్రపంచ ఖ్యాతి: శ్రీధర్‌బాబు**
ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఈ రోజు హైదరాబాద్ గురించే మాట్లాడుతున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఒక్క రోజులోనే ఇక్కడ ఐటీ రంగం అభివృద్ధి చెందలేదని, 1992 నుంచీ వివిధ ప్రభుత్వాలు దీన్ని అభివృద్ధి చేశాయని తెలిపారు. "ఆర్నెల్ల కిందట దావోస్‌లో కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ (ఈవీపీ) సూర్య గుమ్మడిని కలిసినప్పుడు.. సాధ్యమైనంత త్వరగా నూతన క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. కేవలం ఆర్నెల్లలోనే కంపెనీ దాన్ని సాధ్యం చేసి చూపింది. 2002లో కాగ్నిజెంట్ ఇక్కడ అడుగు పెట్టింది.
189 ఉద్యోగాలతో కార్యాలయాన్ని ప్రారంభించింది. ఇప్పుడు 57 వేల మంది ఉద్యోగులున్నారు. సాంకేతిక విప్లవంలో వచ్చిన మార్పులను అందిపుచ్చుకుని సంస్థ అభివృద్ధి చెందింది. ప్రపంచం నేడు ఏఐ, సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ వంటి విభిన్న రకాల ప్రతిభను అన్వేషిస్తోంది. అందుకే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీని అందుబాటులోకి తీసుకురానున్నాం. అన్ని రంగాల్లోనూ ఏఐ అవసరాలకు తగ్గట్లుగా నిపుణులకు శిక్షణ అందిస్తాం. ఏఐ గ్లోబల్ కాన్ఫరెన్స్‌కు కూడా హాజరు కావాలని కాగ్నిజెంట్ ప్రతినిధులను ఆహ్వానిస్తున్నా" అని శ్రీధర్‌బాబు కోరారు.

# రాష్ట్రాన్ని అగ్రపథాన నిలుపుదాం

**- మొదటి పేజి తరువాయి**
ఇసుక బుక్ చేసుకొనే సదుపాయం కల్పిస్తాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం కష్టపడ్డ వారిని ఆదుకునేందుకు ఓ ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. త్వరలోనే ప్రతిభ ఆధారంగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తాం. క్షేత్రస్థాయిలో జనసేన, భాజపా శ్రేణులతో కలిసి ముందుకెళ్లాలి' అని కార్యకర్తలకు చంద్రబాబు సూచించారు. దేశ సమగ్రతను కాపాడుకోవాలి 'మహోజ్వల చరిత్ర ఉన్న దేశ సమగ్రతను కాపాడడం మనందరి కర్తవ్యం. అందులో భాగంగా ప్రధాని మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా'లో భాగంగా ప్రతి ఇంటిపైనా, కార్యాలయంపైనా జాతీయ జెండా రెపరెపలాడించాలి. సామాజిక మాధ్యమ ఖాతాల్లో డీపీగా మువ్వన్నెల జెండాను పెట్టుకోవాలి' అని చంద్రబాబు సూచించారు. వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్, విజన్-2047 లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకెళ్తున్నాయని గుర్తుచేశారు.
'అన్ని కులాలు, మతాలు, ప్రాంతాలు సమానమనే అభిప్రాయాన్ని తీసుకురావాలి. స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి అర్పించాలి. వారి స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాలి. జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య తెలుగు వారు కావడం మనందరికీ గర్వకారణం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# రోజూ 1.05 లక్షల మందికి ఆహారం

**- మొదటి పేజి తరువాయి**
మొదటి అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తారు. మిగతా 99 క్యాంటీన్లను శుక్రవారం ఉదయం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రారంభించనున్నారు. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా క్యాంటీన్లు ప్రజలకు పూర్తిగా అందుబాటులోకి రానున్నాయి. 2014-2019 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో నిర్వహించిన అన్న క్యాంటీన్లను గత వైకాపా ప్రభుత్వం మూసివేసి నిరుపేదలను రోడ్డున పడేసింది. అధికారంలోకి వచ్చాక తిరిగి అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకొస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఎన్డీయే ప్రభుత్వం తాజాగా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోనుంది. 203 క్యాంటీన్లు ఒకేసారి ప్రారంభించాలని మొదట భావించినా భవన నిర్మాణ పనులు పూర్తి కానందున తొలి విడతలో 100 క్యాంటీన్లు ప్రారంభిస్తున్నారు. రెండు, మూడు విడతల్లో మిగిలిన క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకురానున్నారు.

**క్యాంటీన్లలో అందించే ఆహారం ఇలా..**
సోమవారం నుంచి శనివారం వరకు రోజూ ఉదయం అల్పాహారం కింద ఇడ్లీ-చట్నీ/పొడి, సాంబార్ అందిస్తారు. ఇడ్లీతోపాటు సోమవారం, గురువారం పూరీ, కుర్మా, మంగళవారం, శుక్రవారం ఉప్మా, చట్నీ, బుధవారం, శనివారం పొంగల్-చట్నీ, మిక్చర్ అందుబాటులో ఉంటాయి. ఇడ్లీ వద్దనుకునే వారు ప్రత్యామ్నాయంగా పూరీ, ఉప్మా, పొంగల్ తీసుకోవచ్చు.సోమవారం నుంచి శనివారం వరకు రోజూ మధ్యాహ్నం, రాత్రి అన్నంతోపాటు కూర, పప్పు/సాంబారు, పెరుగు, పచ్చడి అందిస్తారు.
తాగునీటి సౌకర్యం, ఫ్యాన్లు ఏర్పాటు చేస్తున్నారు.
ఆదివారం క్యాంటీన్లకు సెలవు. వారానికోసారి ప్రత్యేక ఆహారం అందిస్తారు.
ఆహార పరిమాణం: ఇడ్లీ/పూరి 3, ఉప్మా, పొంగల్ 250 గ్రాములు, అన్నం 400 గ్రాములు, చట్నీ/పొడి 15 గ్రాములు, పప్పు 120 గ్రాములు, సాంబార్ 150 గ్రాములు, మిక్చర్ 25 గ్రాములు, కూర 100 గ్రాములు, పచ్చడి 15 గ్రాములు, పెరుగు 75 గ్రాములు ఇస్తారు.క్యాంటీన్లు తెరిచి ఉంచే సమయం: అల్పాహారం: ఉదయం 7.30 నుంచి 10, మధ్యాహ్న భోజనం: 12.30 నుంచి 3, రాత్రి 7.30 నుంచి 9 గంటలు.

# రాష్ట్రానికి రూ.36 వేల కోట్ల పెట్టుబడులు

**- మొదటి పేజి తరువాయి**
ముగించుకొని బుధవారం హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన నేపథ్యంలో సీఎంఓ ఒక ప్రకటన విడుదల చేసింది.

**తొలి 8 నెలల్లో రూ.76 వేల కోట్ల పెట్టుబడులు**
"సీఎం రేవంత్‌రెడ్డి ఈ ఏడాది జనవరిలో దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనగా రాష్ట్రంలో రూ.40,232 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు కంపెనీలు సంసిద్ధత వ్యక్తంచేశాయి. తాజాగా అమెరికా, దక్షిణ కొరియాలలో మరో రూ.36 వేల కోట్ల ఒప్పందాలు జరిగాయి. దీంతో ఎనిమిది నెలల్లోనే రూ.76,232 కోట్ల పెట్టుబడులను సాధించి రికార్డు నమోదు చేసింది.

**హైదరాబాద్‌లో ఫ్యాషన్ సిటీ**
తెలంగాణలో మెగా ఆటోమోటివ్ టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు దక్షిణ కొరియాకు చెందిన హ్యుందాయ్ మోటార్స్ ఒప్పందం చేసుకుంది. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కులో వస్త్ర తయారీ పరిశ్రమను నెలకొల్పనున్నట్లు యంగ్‌వన్ కంపెనీ ప్రకటించింది. హైదరాబాద్‌లో ఫ్యాషన్ సిటీని సైతం ఏర్పాటు చేస్తామని తెలపగా విమానాశ్రయానికి సమీపంలో 10 ఎకరాలను కేటాయిస్తామని హామీ ఇస్తూ సమ్మతి లేఖను సీఎం రేవంత్... యంగ్‌వన్ ఛైర్మన్‌కు అందించారు. రాష్ట్రంలో కాస్మోటిక్స్ తయారీ పరిశ్రమలను నెలకొల్పేందుకున్న అవకాశాలు, సాధ్యాసాధ్యాలను అన్వేషించేందుకు కొరియన్ బ్యూటీ ఇండస్ట్రీ ట్రేడ్ అసోసియేషన్(కొబిటా)తో ఒప్పందం జరిగింది. 'డాంగ్‌బాంగ్' ఫార్మా కంపెనీ రూ.200 కోట్లతో ఏపీఐ తయారీ కేంద్రాన్ని నెలకొల్పనుంది. జేఐ టెక్ కంపెనీ రూ.100 కోట్లతో ఎల్‌ఈడీ మెటీరియల్ తయారీ ప్లాంట్‌తోపాటు.. ఆర్అండ్‌డీ కేంద్రం ఏర్పాటుకు ముందుకొచ్చింది. 'చావి' కంపెనీ హైదరాబాద్‌లో ఈవీ ఛార్జింగ్ ఇన్‌ఫ్రాని తయారు చేయనున్నట్లు ప్రకటించింది. ఎల్ఎస్ గ్రూప్, పోస్కో, ఎల్జీ, శామ్‌సంగ్ సీఅండ్‌టీ- హెల్త్‌కేర్, క్రాంప్టన్, యూయూ ఫార్మా, జీఎస్ కాల్టెక్స్ కంపెనీల ప్రతినిధులతోనూ సీఎం బృందం చర్చించింది.
సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, చిత్రంలో రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, యాదయ్య, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాలరావు, ఎంపీ మల్లు రవి

**మూసీ పునరుజ్జీవం కోసం...**
కొరియాలోని చెంగియాచియోన్ స్ట్రీమ్ రీడెవలప్‌మెంట్, హాన్ రివర్‌ఫ్రంట్ బ్యూటిఫికేషన్ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి బృందం సందర్శించింది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు అక్కడ అమలు చేసిన నమూనాలను పరిశీలించాలని సీఎం సూచించారు. ఎందరో ఒలింపియన్లను తీర్చిదిద్దిన కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ వర్సిటీని సైతం సందర్శించారు" అని సీఎంవో వివరించింది.

**విమానాశ్రయంలో సీఎం రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం**
విదేశీ పర్యటన ముగించుకొని బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డికి శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. లాంజ్‌లో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, రాజేంద్రనగర్, చేవెళ్ల, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, యాదయ్య, మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేశారు. విమానాశ్రయం ప్రధాన ద్వారం నుంచి సీఎం బయటకు రాగానే కార్యకర్తల నినాదాలతో ప్రాంగణం దద్దరిల్లింది. తర్వాత బ్యాండ్ మేళాల మధ్యన భారీ ర్యాలీగా నగరంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... "ప్రపంచ బ్యాంకు నిధులతో మూసీ నది ప్రక్షాళనకు కార్యాచరణ రూపొందిస్తున్నాం. తెలంగాణ అభివృద్ధిలో విదేశీ పరిశ్రమలను భాగస్వామ్యం చేయడానికే అధికారులు, మంత్రులతో కలిసి సీఎం విదేశాల్లో పర్యటించారు. పర్యటన విజయవంతం కావడంతో భారాస ప్రజాప్రతినిధులకు భయం పట్టుకుంది. అప్పటి ప్రభుత్వ ఆర్థిక విధానాలు నచ్చకపోవడంతోనే తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి విదేశీ పరిశ్రమలు ముందుకురాలేదు" అని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో బుధవారం మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావులు మర్యాద పూర్వకంగా కలిశారు. విదేశీ పర్యటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# కాంగ్రెస్ పాలనలో పల్లెలు, పట్టణాలు కంపు కొడుతున్నాయి

తెలంగాణ పల్లెల్లో పాలన పడకే సిందని, పట్టణాల్లోనూ పరిస్థితి దారుణంగా తయారైందని బీఆ ర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శ లు గుప్పించారు. కాంగ్రెస్ పాలనలో పట్టణాలు, పల్లెలు కంపు కొడుతున్నాయన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. పంచాయతీలకు, మున్సిపాలిటీలకు ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో గ్రామాలు, పట్టణాల్లో పరిస్థితి దారుణంగా ఉందని పత్రికల్లో వచ్చిన కథనాలను ట్వీట్‌లో పొందుపరిచారు. ప్రజాపాలన అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా? అని ప్రశ్నించారు.అటు కేంద్రం నుంచి, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోవడంతో పంచా యతీలు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నా యన్నా రు. పాత పనులకు ఎనిమిది నెలలైనా బిల్లులు చెల్లించక పోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన తాజా మాజీ సర్పంచ్ ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింద న్నారు. పారిశుద్ధ్యం, డ్రైనేజీ నిర్వహణ అధ్వానంగా మారడంతో.. పల్లెల్లో ప్రజల జీవనం దినదిన గండంలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల మందుకు కూడా నిధులు లేకపోవడంతో పంచా యతీల్లో డెంగ్యూ, మలేరియా విజృంభిస్తున్నాయన్నారు.'పంచాయతీలకు ధులివ్వకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా.. మీ ప్రజాపాలన అంటే.. ?? నాడు.. బీఆర్ఎస్ పాలనలో ప్రతి నెలా పంచాయతీలకు ఠంచన్ గా రూ.275 కోట్లు విడుదల చేశాం.. నేడు.. పెండింగ్ బిల్లులు చెల్లించాలని అడిగిన పాపానికి 1,800 మాజీ సర్పంచ్ లపై నిర్బంధాలు.. అక్రమ అరెస్టులు..! 15వ ఆర్థిక సంఘం నుంచి అందిన రూ.500 కోట్ల నిధులను గ్రామ పంచాయతీలకు ఇంకెప్పుడు ఇస్తారు..? ఉపాధి హామీ పథకం, హెల్త్ మిషన్ నుంచి వచ్చిన రూ.2,100 కోట్ల కేంద్ర నిధులను ఎందుకు దారి మళ్లించారు..?? 12,769 పంచాయతీల్లో పేరుకుపోయిన విద్యుత్ బకాయిలే రూ.4,305 కోట్లని అంచనా. వాటి పరిస్థితి ఏంటి..???' అని ప్రశ్నించారు.దేశానికే పట్టుగొమ్మలుగా భావించే పల్లెలపై కాంగ్రెస్ పాలనలో ఎందుకింత నిర్లక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో.. పల్లెల్లో పాలన పూర్తిగా పడకేస్తే.. ఇక పట్టణాలు పెను సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నా యన్నారు. గ్రేటర్‌తో పాటు.. రాష్ట్రంలోని 12 కార్పొరేషన్లు, 129 మున్సిపాలిటీల్లో కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి నెలకొందని పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో జీహెచ్‌ఎంసీకి అరకొర నిధులు కేటాయించడంతో.. మహానగరంలో అభివృద్ధి పనులు పూర్తిగా మూలనపడిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.

## సంతకం చేశాకే ఇంటికి వెళ్లాలి...

ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చాక భారీ స్థాయిలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు బదిలీలు తప్పలేదు. చాలామంది ఐపీఎస్ అధికారులను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. తాజాగా, వెయిటింగ్ లో ఉండి, హెడ్ క్వార్టర్స్ కు అందుబాటులో లేని కొందరు ఐపీఎస్ అధికారులకు డీజీపీ మెమోలు జారీ చేశారు. ప్రతి రోజూ రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని డీజీపీ
ఆదేశించారు. మెమోలు అందుకున్న వారిలో పీఎస్సార్ ఆంజనేయులు, సునీల్ కుమార్, కొల్లి రఘురామిరెడ్డి, సంజయ్, కాంతి రాణా టాటా, పరమేశ్వర్ రెడ్డి, జాషువా, కృష్ణకాంత్ పటేల్, పాలరాజు, విశాల్ గున్ని, విజయరావు, రిషాంత్ రెడ్డి, రఘువీరారెడ్డి, అమ్మిరెడ్డి ఉన్నారు.
వీరంతా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు డీజీపీ ఆఫీసులోనే ఉండాలని ఆదేశించారు. విధులు ముగిశాక అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకం చేసి వెళ్లాలని స్పష్టం చేశారు.

**ఆకే రవికృష్ణకు పోస్టింగ్**
కేంద్ర డిప్యుటేషన్ నుంచి ఏపీకి తిరిగొచ్చిన సీనియర్ ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణకు పోస్టింగ్ ఇచ్చారు. ఆకే రవికృష్ణను పోలీస్ ఆర్గనైజేషన్ ఐజీగా నియమించారు. యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ బాధ్యతలు కూడా అప్పగించారు.

## సీఎం సభకు వైరా రెడీ..

**- మొదటి పేజి తరువాయి**
ఒకే సారి ప్రారంభించేలా అధికారులు ప్లాన్ చేశారు. పూసుగూడెం పంప్ హౌస్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. అదే సమయంలో కమలాపురం పంప్ హౌస్ కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్విచ్ ఆన్ చేస్తారు.జీ కొత్తూరు పంప్ హౌస్ ను ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్ చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి వైరా చేరుకుంటారు. అక్కడే తుది విడుత రుణమాఫీకి సంబంధించిన చెక్కును అందిస్తారు. ఆ వెంటనే రైతుల ఖాతాల్లో రుణమాఫీ సొత్తు జమవుతుంది.

# జగన్ ఇక అధికారంలోకి రాడు

**- మొదటి పేజి తరువాయి**
రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాకుండా, రుషికొండ ప్యాలెస్ లు కట్టుకోవడానికి అధికారంలోకి రావాలా? రాజశేఖర్ రెడ్డి గారు చేపట్టిన జలయజ్ఞం ప్రాజెక్టులకు మరమ్మతులు కూడా చేయలేదు... గేట్లు కూడా తేలుతున్న పరిస్థితి చూడ్డానికి మీరు మళ్లీ అధికారంలోకి రావాలా? రాజశేఖర్ రెడ్డి ఎంతగానో వ్యతిరేకించిన బీజేపీతో మీరు అక్రమ సంబంధం పెట్టుకుని... ప్రత్యేక హోదా, కడప స్టీల్ ప్లాంట్, పోలవరంతో సహా విభజన హామీలన్నీ తాకట్టు పెట్టడానికి మళ్లీ మీరు అధికారంలోకి రావాలా? పూర్తి మద్యపాన నిషేధం అని చెప్పి మోసం చేయడానికి మళ్లీ అధికారంలోకి రావాలా?
ప్రతి ఏటా రూ.4 వేల కోట్లతో రైతులకు ధరల స్థిరీకరణ నిధి అన్నారు... పంట నష్టపరిహారం ఇస్తామన్నారు... ఇలా మాటలు చెప్పి మోసం చేయడానికి మళ్లీ మీరు అధికారంలోకి రావాలా?
కానీ జగన్ ఇక అధికారంలోకి రాడు... వైసీపీ ఇక అధికారంలోకి రాదు. ఎందుకంటే... ప్రజలు ఒకసారి అవకాశం ఇచ్చి చూశారు. దేవుడు బంగారుపళ్లెంలో అన్నీ పెట్టి ఇస్తే, ఆ అవకాశాన్ని ఎలా దుర్వినియోగం చేశారో ప్రజలు చూశారు. ఈ రోజు వైసీపీ విశ్వసనీయత కోల్పోయిన పార్టీ. కాబట్టి వాళ్లు మళ్లీ అధికారంలోకి వస్తారని మేం అనుకోవడంలేదు" అంటూ షర్మిల వ్యాఖ్యానించారు.

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాల్లో హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే

**- మొదటి పేజి తరువాయి**
తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది జనవరిలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమెర్ అలీఖాన్‌లను ఆ ఎమ్మెల్సీ స్థానాల్లో నియమించడాన్ని హైకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. దీనిపై సుప్రీంకోర్టు తాజాగా స్టే ఉత్తర్వులిచ్చింది. ఆ స్థానాల్లో కొత్తవారి నియామకాలను నిలిపివేయాలన్న పిటిషనర్ల విజ్ఞప్తిని తోసిపుచ్చింది. కొత్తవారి నియామకాలను ఆపలేమని పేర్కొంది. అయితే కొత్త నియామకాలు మాత్రం ఈ కేసులో వెలువడే తుది ఉత్తర్వులకు లోబడి ఉంటాయని స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీచేస్తూ విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

**స్టేటస్‌కో ఎందుకివ్వాలి?**
తమ నియామకాల విషయంలో గవర్నర్ జారీ చేసిన ఉత్తర్వులను, తదుపరి చేపట్టిన నియామకాలను హైకోర్టు కొట్టేసిన నేపథ్యంలో తమను ఎమ్మెల్సీలుగా నియమించేలా ఉత్తర్వులివ్వాలని కోరుతూ దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణలు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బాలచంద్ర వరాలేలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. 'ఇది చాలా షాకింగ్. కొత్త నియామకాలను కూడా హైకోర్టు కొట్టేసినా, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం మళ్లీ అదే వ్యక్తులను నియమించడానికి ప్రయత్నిస్తోంది' అని ఆయన ధర్మాసనానికి తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులపై స్టేటస్‌కో (యథాతథస్థితి) ఉత్తర్వులివ్వాలని కోరారు. వాళ్లు (ప్రభుత్వం) ఏమీ చేయనప్పుడు స్టేటస్‌కో ఎందుకు విధించాలని జస్టిస్ విక్రమ్‌నాథ్ ప్రశ్నించారు. 'స్టేటస్‌కో విధించకపోతే ఈ కేసు నిరర్థకమవుతుంది. లేదంటే మరో వివాదం తలెత్తుతుంది. అందువల్ల నియామకాలు చేపట్టకుండా నిలువరించాలి' అని కపిల్ సిబల్ కోరారు. ఈ వాదనలతో తొలుత ఏకీభవించిన జస్టిస్ విక్రమ్‌నాథ్.. స్టేటస్‌కో విధిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే.. స్టేటస్‌కోను ఎవరు పాటించాలని న్యాయమూర్తి ప్రశ్నించగా.. గవర్నర్ అని సిబల్ బదులిచ్చారు. 'అలాగైతే మేం హైకోర్టు తీర్పుపై స్టే విధిస్తాం' అని జస్టిస్ విక్రమ్‌నాథ్ చెప్పారు.


**నియామకాలు చేపట్టవద్దని చెప్పలేం**
పిటిషనర్లను ఎమ్మెల్సీ స్థానాల్లో నియమించాల్సి ఉందని, అందువల్ల ప్రభుత్వం తదుపరి నియామకాలు చేపట్టకుండా ఆపాలని సిబల్ కోరగా.. దాన్ని తాము ఆపలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పష్టం చేశారు. ఎవరో ఒకరిని నియమించేలా గవర్నర్‌ను మీరు ఒత్తిడి చేయలేరని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. మంత్రివర్గం సిఫార్సు చేసి పంపినప్పుడు గవర్నర్ తిరస్కరించడానికి వీల్లేదని కపిల్ సిబల్ వాదించారు. పిటిషనర్ల పేర్లను క్యాబినెట్ సిఫార్సు చేసినందున తప్పనిసరిగా నియమించేలా ఆదేశించాలని (మాండమస్) కోరుతున్నామన్నారు. దీనిపై జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పందిస్తూ.. గవర్నర్ ఒకసారి వెనక్కు తిప్పి పంపవచ్చని గుర్తుచేశారు. కానీ గవర్నర్ తిప్పి పంపలేదని, ఆ ఉత్తర్వులను రద్దు చేశారని సిబల్ చెప్పగా.. ఆ నిర్ణయాన్ని హైకోర్టు కొట్టేసింది కనుక తాము స్టే విధిస్తున్నామని జస్టిస్ విక్రమ్‌నాథ్ పేర్కొన్నారు. స్టే విధిస్తే.. దాని ఆధారంగా కొత్త వ్యక్తులొస్తారని, అప్పుడు పిటిషనర్ల హక్కులు ఏమవుతాయని సిబల్ అభ్యంతరం చెప్పగా.. ఆ విషయాన్ని అంతిమంగా కోర్టు నిర్ణయిస్తుందని జస్టిస్ విక్రమ్‌నాథ్ బదులిచ్చారు. ఈ కేసులో గెలిస్తే పిటిషనర్లే నియమితులవుతారని న్యాయమూర్తి పేర్కొన్నారు. అలాగైనా ఇప్పుడు నియమితులయ్యేవారిని పక్కన పెట్టలేరంటూ.. కొత్త నియామకాలను ఆపాలని కపిల్ సిబల్ మరోసారి కోరగా.. జస్టిస్ విక్రమ్‌నాథ్ నిరాకరిస్తూ విచారణను వాయిదా వేశారు.

# చరవాని పోగొట్టుకున్న వారికి తిరిగి చరవానిలను అప్పగింత




సి కె న్యూస్ ఆగస్టు 14 అనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్ కొన్ని రోజుల క్రితం ధర్మసాగర్ మండలంలో లో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారి దరఖాస్తు మేరకు సి ఈ ఐ ఆర్ పోర్టల్ సహాయంతో వారి ఫోన్ల ఆచూకీ తెలుసుకొని తిరిగి వారికి ఈరోజు ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ఏ ప్రవీణ్ కుమార్ వారికి అప్పగించినారు.

# భక్తురాలు పొగుట్టుకున్న చెవి కమ్మను అప్పగించిన సురక్ష సిబ్బంది వినయ్ గౌడ్



సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 14:శ్రీ యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి నీ దర్శించుకునేందుకు పటన్ చెరువు కు చెందిన జూహి కుమారి అనే మహిళ ఆలయంలో తన చెవి కమ్మాను పోగొట్టుకోగా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న సురక్ష సిబ్బంది సుదగాని వినయ్ గౌడ్ కి దొరుకగా ఎస్ పి ఎఫ్ సిబ్బంది చంద్ర తో కలసి భక్తురాలు జూహి కుమారి కి అప్పగించారు.నిజాయితీ చాటుకున్న వినయ్ గౌడ్ ను ఆలయ అధికారులు, భక్తురాలు కుటుంబ సభ్యులు, పలువురు అభినందించారు.

# నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం ఫరూక్ నగర్ ఎమ్మార్వో ఆఫీస్

- ఇచ్చిన అర్ధగంటలో వినతి పత్రం మాయం చేసిన సిబ్బంది
- నిలదీసిన విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ హిందూ వాహిని కార్యకర్తలు
- నిర్లక్ష్య సమాధానం చెప్పినా కార్యాలయ సిబ్బంది



సి కే న్యూస్ : షాద్ నగర్ పట్టణంలో బుధవారం రోజు బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నీరసంగా భారీ ర్యాలీ నిర్వహించిన హిందూ ఐక వేదిక ఆధ్వర్యంలో కులాలకు మతాలకు రాజకీయాలకు అతీతంగా వారి ర్యాలీ నిర్వహించే షాద్నగర్ ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు కార్యాలయంలోకి వెళ్లి ఒకటి రిసీవ్ కాపీ అడగగా వారికి చేదు అనుభవం ఎదురయింది. అప్పుడే తీసుకున్న వినతి పత్రం కార్యదర్శి సిబ్బంది ఎక్కడో పడేసినారు. దాని రిసీవ్ కాపీ కావాలని కార్యకర్తలు అడగగా సిబ్బంది వెతకడం ప్రారంభించారు. ఒక్క వినతి పత్రము ఇచ్చిన అర్థగంటలో మయం ఏమిటని సిబ్బంది నిరదీశారు. ప్రభుత్వానికి బాధ్యతయుతంగా ప్రజల సమస్యలు తెలియజేయవలసిన సిబ్బంది ఇలా నిర్లక్ష్యం వహిస్తే ఎలా అని హిందూ వాదులు ప్రశ్నిస్తున్నారు. ఇకపోతే నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం షాద్ నగర్ రెవెన్యూ సిబ్బంది అంటూ అక్కడ ఉన్న ప్రజలు అంటున్నారు. ఇటీవల డిప్యూటీ తహసీల్దార్ ఉంటే మేము పని చేయమని చెప్పి బయట ఆందోళన దిగిన సిబ్బంది ఇప్పుడు ఎంత మంచిగా పని చేస్తున్నారా అబ్బో అని మాట్లాడుకోవడం కనిపించింది. ప్రజల సమస్యలపై పట్టింపులేని కార్యాలయ సిబ్బందికి కాసులపై మక్కువ ఎక్కువ అంటూ ప్రజలు చర్చించుకోవడం జరిగింది.

# వీర నరసింహారెడ్డికి నివాళులర్పించిన తుమ్మలపల్లి రమేష్, రాయల రాము




తల్లాడ ఆగష్టు 14 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన రెడ్డెం వీరనరసింహారెడ్డి ఇటీవల మృతి చెందారు. బుధవారం ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, రాయల రాము హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుమల కృష్ణ, అయినాల నరసింహారావు, ధూపాటి నాగరాజు, ప్రముఖ న్యాయవాది గుర్రాల బ్రహ్మ రెడ్డి, తదితరులు అన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి....





- అవసరమైన చోట జ్వర సర్వే చేపట్టాలి..
- జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే

సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 14:సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన చోట జ్వర సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే వైద్య అధికారులను ఆదేశించారు.బుధవారం నాడు ఆయన ఆలేరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పేషెంట్ లకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. జ్వరంతో చికిత్స పొందుతున్న వారి వివరాలను,పరీక్షలకు సంబంధించిన కిట్స్, ర్యాపిడ్ టెస్ట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లకు కావలసిన మందులు ఉన్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. జ్వరానికి సంబంధించి ఏ ప్రాంతం నుండి ఎక్కువ కేసులు వసున్నాయి అనేది గమనించి ఆ ప్రాంతంలో ఆశా,వైద్య సిబ్బందితో ఇంటింటి జ్వర సర్వే చేయాలని, నివారణ జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్, డాక్టర్ రహీమ్, డాక్టర్ శిరీష ఉన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల నుంచి నేటితరం స్ఫూర్తి పొందాలి...





- తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులపై ఛాయా చిత్ర ప్రదర్శనను ప్రారంభించిన భువనగిరి పురపాలక చైర్మన్ వెంకటేశ్వర్లు

సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 14:నాటి తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల నుంచి నేటి తరం స్ఫూర్తి పొందాలని భువనగిరి పురపాలక సంఘం చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.కేంద్ర సమాచార,ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులపై బుధవారం భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన చాయ చిత్ర ప్రదర్శ(ఫోటో ఎగ్జిబిషన్) ను ఆయన ప్రారంభించారు.జిల్లా ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ కోటేశ్వర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం ఎంతోమంది త్యాగధనుల వీరోచిత పోరాట ఫలితమని తెలిపారు.స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న తెలుగు వారిని స్మరించుకునేందుకు ఇదొక చక్కని వేదికని, ఇలాంటి ఛాయ చిత్ర ప్రదర్శనల ద్వారా యువత, నాటి ఉద్యమ వీరుల త్యాగాలను తెలుసుకోవాలన్నారు. వారి వీరోచిత గాథలు, స్ఫూర్తిదాయకమైన భావాలను రేపటి తరాలకు అందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం దేశ అభివృద్ధి లో మన పాత్ర ఎంత ఉందన్నది తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భువనగిరి ప్రాంత వాసులు అనేక మంది స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని,వారి గురుంచి వెలుగులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. విద్య, వైద్యం, అభివృద్ధి సహా అన్ని రంగాల్లో ముందు వరసలో నిలిపినప్పుడే సమరయోధుల కు సరైన నివాళి అన్నారు. సమర యోధుల త్యాగాలతో లభించిన ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు,అభివృద్ధిని అందిపుచ్చుకుని అందరూ ఎదగాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి పేర్కొన్నారు.పాఠ్యాంశాల్లో లేని సమాచారం ఈ ఎగ్జిబిషన్ లో తెలుసుకోవచ్చున్నారు. శ్రీ నవభారత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రాంత పాలనలో తెలంగాణ చరిత్ర మరుగున పడిపోయింది అని ఆవేదన వ్యక్తం చేసారు.మన చరిత్రను మరింత వెలుగులోకి తేవాలి అన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇంచార్చి ప్రిన్సిపాల్ వనజ, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ సీ సీ, ఎన్ ఎస్ ఎస్ కేడెట్స్ పాల్గొన్నారు.ఈ ఛాయా చిత్ర ప్రదర్శన ఆగస్ట్ 15 వరకు కొనసాగనుంది.ఈ ప్రదర్శన లో సుమారుగా 35 ఛాయా చిత్రాలు-రాంజీగోండు, కుమురం భీం, చిట్యాల ఐలమ్మ, స్వామి రామానంద తీర్థ, తుర్రెబాజ్ ఖాన్, రావి నారాణరెడ్డి, ఆరుట్ల కమలాదేవి, రామచంద్రా రెడ్డి, తదితరుల పాత్రను ప్రస్తుత తరానికి క్లుప్తంగా వివరిస్తుంది.ఈ సందర్భంగా వివిధ కళాశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాసం, కబడ్డీ, వాలీబాల్ పోటీల విజేతలకు అతిథులు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.కార్యక్రమంలో కళాకారులు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి.



# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఐ టి కంపెనీ రిక్రూట్మెంట్.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.

సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ బహుళజాతి వృత్తిపరమైన సేవల సంస్థ హైదరాబాద్ వారిచే ఆఫ్ లైన్ రిక్రూట్ మెంట్ డ్రైవ్ నిర్వహించారు.

ఈ రిక్రూట్ మెంట్ డ్రైవ్ కు కళాశాలలో బిటెక్ చివరి సంవత్సరం పూర్తి చేసుకున్న అన్ని బ్రాంచీల విద్యార్థులు హాజరయ్యారన ఈ ఇంటర్వ్యూలు ప్రీ-ప్లేస్ మెంట్ టాక్, టెక్నికల్ ఆప్టిట్యూడ్ టెస్ట్, కోడింగ్ స్కిల్స్ ఎవాల్యూయేషన్, టెక్నికల్ హెచ్ఆర్ వన్ టు వన్, ఇంటర్వ్యూల ద్వారా మొత్తం 12మంది విద్యార్థులు హాజరయ్యారని కంపెనీ నుండి ప్రతినిధులు తెలిపారు. తుది జాబితాకు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ నుంచి కిష్టం మానస అనే విద్యార్థినీ అర్హత సాధించింది.

ఈమె సిస్టం ఇంజనీర్ కేటగిరీ ఉద్యోగానికి ఎంపిక చేయడం జరిగింది.ఎంపికైన ఈమెకు జీతం ఏడాదికి 7 లక్ష ఇవ్వటం జరుగుతుందని విద్యార్థినీకి వెంటనే మెడికల్ స్క్రీనింగ్ పూర్తి చేయటం , వెంటనే ఉద్యోగంలో జాయిన్ అవ్వడం జరుగుతుందని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి విద్యార్థినీ ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం పలు ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు,ఐటి సంస్థలు ప్రతిభావంతులైన విద్యార్థినీ,విద్యార్థులను ఒడిసి పట్టుకునేందుకు అనుసరిస్తున్న విధానమే రిక్రూట్ మెంట్ డ్రైవ్ లు.రిక్రూట్ మెంట్ పరంగా ఇప్పుడు యువత ముందు ఎన్నో అవకాశాలు మరెన్నో మార్గాలు అందుబాటులో వున్నాయి.కానీ విద్యార్థుల్లో అధికశాతం మందికి వీటిపట్ల సరైన అవగాహన లేకపోవడంతో అవకాశాలను అందుకోలేకపోతున్నారు.ఇటీవల కాలంలో కార్పొరేట్ కంపెనీలు,ఐటి సంస్థలు రిక్రూట్మెంట్ డ్రైవ్ లకు ప్రాధాన్యత ఇస్తున్నాయి.దీనికి ప్రధానకారణం ప్రతిభావంతులు ఎక్కడున్నా గుర్తించి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశమే. ఇలాంటి పరిస్థితిల్లో ప్రతిభావంతులు రిక్రూట్ మెంట్ డ్రైవ్ లపై విద్యార్థినీ,విద్యార్థులు అవగాహన పెంచుకొని కార్పొరేట్ కంపెనీల, ఐటి సంస్థల ఆఫర్లను అందిపుచ్చుకోవాలని కోరారు.

# షాద్ నగర్ పట్టణంలో ర్యాలీ నిర్వహించిన హిందూ ఐక్యవేదిక సంఘాలు








- హిందువులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా షాద్ నగర్ పట్టణంలో సామూహిక ర్యాలీ
- బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు అరికట్టాలని పిలుపు
- దాడులకు వ్యతిరేకంగా హిందువులందరూ ఏకం కావాలి- విశ్వహిందూ పరిషత్, బిజెపి నాయకులు
- ర్యాలీలో పాల్గొన్న బండారు రమేష్, అందే బాబయ్య, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, చెట్ల వెంకటేష్, నాగిళ్ల ప్రభాకర్

సి కే న్యూస్ : ఆగస్టు 14 :
షాద్ నగర్ పట్టణం: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు అరికట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం షాద్ నగర్ పట్టణంలో హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ సామూహిక నిరసన ర్యాలీ విజయవంతమైంది. ర్యాలీ సందర్భంగా పట్టణంలోని. హిందూ ధార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో మైనార్టీలు అయిన హిందువులపై మత మౌఢ్యంతో దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. దాడులకు పాల్పడుతున్న అల్లరి మూకలను కఠినంగా అణచి వేయాలన్నారు. హిందువులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగించేలా ప్రపంచ దేశాలు కృషి చేయాలన్నారు. అంతకు ముందు పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి షాద్ నగర్ పట్టణ వీధుల గుండా బస్టాండ్ చౌరస్తా వరకు హిందూ నాయకులు కార్యకర్తలు, పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులతో కలిసి భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక సంఘాల నాయకులు బండారి రమేష్,నాగిళ్ల ప్రభాకర్, అందే బాబయ్య,నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, చెట్ల వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, విశ్వనాథ్,గూడాల రమేష్,గూడెం రమేష్,ప్యాట వంశీ, పసులోటి శ్రవణ్, సల్లా మహేష్, కర్ణకోట అంజి, వన్నాడా శివ, రాఘవేందర్, గట్టోజు విజయ్, అజయ్ మరియు హిందూ ఐక్యత వేదిక నాయకలు. బీజేపీ ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్, వీహెచ్‌పీ, సంఘాల ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ మంత్రులపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోము .

- ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. బుధవారము స్టానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో విలేకరుల సమావేశం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు హరీష్ రావు , కేటీఆర్ సీతారామ ప్రాజెక్ట్ పై చేసిన అబద్ధపు, నిరధారణ ఆరోపణలను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఖండించినరు.

వారు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ బిఆర్ఎస్ పాలన కాలంలో పనులు కుంటుపడి సకాలంలో పనులు, నిధులు రాక సీతారామ ప్రాజెక్ట్ ను ఆనాడు పట్టించుకున్న నాయకులు ఖమ్మం జిల్లా లో లేరు ,రైతుల 100 సంవత్సరాలు కళ నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా మంత్రివర్యులు బట్టి , తుమ్మల, పొంగులేటి కి చెందుతుందని, సీతారామ ప్రాజెక్ట్ సాకారం కోసం ఈ ఉమ్మడి జిల్లా లో రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల కృషి గడప, గడప కు తెలుసు అని, వారి అనుభవం తో కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం తో ప్రతి క్షణం సీతారామ ప్రాజెక్ట్ గురించి అధికారులు తో మాట్లాడి వాటి పనులు త్వరగా పూర్తి స్థాయిలో పనులు పరిశీలించి ప్రాజెక్ట్ ఈరోజు ప్రారంభోత్సవానికి వచ్చింది అంటే ఆ ఘనత తుమ్మల నాగేశ్వరావు దే అని తెలియజేసినరు.

రేవంత్ రెడ్డి , శ్రీ తుమ్మల పట్టువదలని అపర భగీరదుడు అని తెలిపారు,గోదావరి జలాలు మన ప్రాంత పొలాలకు నీళు అందితే మరో కొనసీమ గా మారి రైతుల జీవితాల్లో మరో సువర్ణ అధ్యయనం మొదలు అవుతుంది అని దానికి నాంది తుమ్మల మాత్రమే అని తెలిపారు,ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు కల్లబొళ్ళు మాటలు కట్టబెట్టి తప్పుడు మాటలు, ఆరోపణలు మానుకొని క్షమాపణ చెప్పాలని తెలిపారు.

ఖమ్మం జిల్లా మంత్రులపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోము అని ,బీ ఆర్ఎస్ పార్టీ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించినరు .

ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్స్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం సభకుఛలో వైరా

- జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్.



సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాతిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో రేపు 15-08-2024 నాడు వైరా నియోజకవర్గ హెడ్ క్వార్టర్ నందు జరిగే భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు గౌమల్లు భట్టి విక్రమార్క గారు మరియు రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మరియు రాష్ట్ర మంత్రులు విచ్చేస్తున్న సందర్భంగా రేపు ఉదయం జూలూరుపాడు మండల కేంద్రం నందు నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ భారీ ఎత్తున ర్యాలీగా వైరాకు బయలుదేరవలసిందిగా విజ్ఞప్తి.

# రైతు ఋణమాఫీ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 14,దుమ్ముగూడెం మండలం లక్ష్మి నగరం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో రైతు ఋణ మాఫీ పథకం ద్వారా లబ్ది పొందిన రైతులకు ఋణాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి తెల్లం సీతమ్మ, సొసైటీ చైర్మన్ కివిడి ఎల్లారెడ్డి, సొసైటీ డైరెక్టర్ లు, శ్రీనుబాబు, బొల్లి. వెంకట్రావ్, బొల్లి. సూర్యచంద్రరావు, కాలువ. పూర్ణయ్య, పిసోడి. వెంకటేశ్వర్లు, పాయం. చలపతి రావు, సొసైటీ సీఈఓ బిందు, స్టాఫ్, గంగరాజు, సురేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# హొరెత్తిన" హర్ ఘర్ తిరంగ "





- 212 బెటాలియన్, సి ఆర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 14,212 బెటాలియన్, సి ఆర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ తో హొరెత్తించారు. "హర్ ఘర్ తిరంగ" 2024 "హర్ ఘర్ తిరంగ" కార్యక్రమం ఈనెల 09 నుండి 4 బుధవారం వరకు భారత ప్రభుత్వం యొక్క సాంస్కృతిక మరియు పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది. ఈ క్రమంలో బుధవారం సి.ఆర్.పి.ఎఫ్. 212 బెటాలియన్ హెడ్ క్వార్టర్స్ (యట్టపాక గ్రామం) బ్యానర్‌పై బైక్ ర్యాలీని ప్రారంభించి, ఆంధ్ర ప్రదేశ్, అల్లూరి సీతారాం రాజు జిల్లా, స్థానిక గ్రామస్తులు, నవోదయ విద్యాలయ విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రభాత్ పేరి జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు, చిన్న పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది కాకుండా, భారతీయ త్రివర్ణ పతాకాన్ని గ్రామస్తులు, పిల్లలకు పంపిణీ చేశారు."హర్ ఘర్ త్రివర్ణ" కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ, క్యాంపస్, సమీపంలోని ఇళ్లలో అమర్చారు. ఈ కార్యక్రమం దీపక్ కుమార్ ,శ్రీవాస్తవ, కమాండెంట్-212 బెటాలియన్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఇందులో గజేంద్ర బహదూర్ సింగ్, దినేష్ కుమార్ సెకండ్ కమాండింగ్ ఆఫీసర్,అజయ్ కుమార్, సునీల్ ఖించి, డిప్యూటీ కమాండెంట్, సబార్డినేట్ అధికారులు, సైనికులు అందరూ పాల్గొన్నారు. బెటాలియన్ కు చెందిన వారు హాజరయ్యారు. . కార్యక్రమం ముగింపులో, హాజరైన వారందరికీ ఫలహారాలు మరియు స్వీట్లు మొదలైనవి కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఇందులో సుమారు 400 మంది పిల్లలు, ఉపాధ్యాయులు, స్థానిక గ్రామస్తులు మరియు సైనికులు ఉత్సాహంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇది కాకుండా, భారతీయ త్రివర్ణ పతాకాన్ని 12 ఆగస్టు24 మరియు 13 ఆగస్టు 2024 తేదీలలో ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లా పరిధిలోని డబ్బమార్క గ్రామం నుండి పోటక్‌పల్లి మరియు కిస్టారం గ్రామం వరకు ప్రభాత్ పేరిని తీసివేసి పంపిణీ చేయడంతోపాటు బైక్ ర్యాలీ కూడా నిర్వహించారు.



# ప్రభుత్వ పాఠశాలకు దాతల సహకారం





సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 14:ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం అవసరమని ముత్తిరెడ్డిగూడెం జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు గఫ్ఫర్ అన్నారు. ఇటీవలి ఉపాధ్యాయ బదిలీల నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోనీ ముత్తిరెడ్డిగూడెంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చిన ఆంగ్ల ఉపాధ్యాయుడు మెడికల్ లాంగ్ లివ్ పెట్టడంతో పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడి కొరత ఏర్పడింది,దిని కోసం విద్యార్థుల తల్లితండ్రులు గ్రామస్తులు అధికారులకు కలిసి కూడా వినతిపత్రాలు అందజేశారు.ఎట్టకేలకు పాఠశాలకు తాత్కాలిక ఉపాధ్యయుడిని ఏర్పాటుచేసుకున్నారు.వారికి వేతనం చెల్లించడం కోసం గ్రామం నుండి పలువురు దాతలు ముందుకు వచ్చారు.వారితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు కూడా ముందుకు వచ్చారు.గ్రామానికి చెందిన (ఎన్ ఆర్ ఐ ) పిసరి ప్రశాంత్ రెడ్డి వారి తాత పిసరి మాధవరెడ్డి జ్ఞాపకార్థం రెండు నెలల వేతనం, ప్రతీ సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులక పదివేల నగదు బహుమతి,గ్రామ పెద్దలు చాడ శశిధర్ రెడ్డి వారి సోదరుడు శ్రీధర్ రెడ్డి జ్ఞాపకార్థంగా ఒక నెల వేతనం,వాస బ్రదర్స్ రాజేష్, ఉపేందర్ లు వారి తాత క్షత్రయ్య జ్ఞాపకార్థం రెండు నెలల వేతనం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గప్పర్ ఒక నెల వేతనం,ఉపాధ్యాయులు నర్సింహా రెడ్డి ఒక నెల వేతనం ఇవ్వడానికి ముందుకు వచ్చారు.అలాగే ఆగస్టు 15 న ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడానికి గ్రామస్థుడు కంచర్ల బీరప్ప సహకరించారు ,గతంలో పాఠశాల ప్రహరీ గోడ మరమ్మత్తు కోసం గ్రామ యువకుడు ఎరుకలి ఉపేందర్ కూడా సహకారం అందించారు.ఈ సంధర్బంగా దాతలకు బుదవారం సన్మాన సభ నిర్వహించి పాఠశాల ఉపాధ్యాయులు , గ్రామస్తులు,విద్యార్థులు సన్మానించారు .ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గప్పర్ మాట్లడుతూ ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం అవసరమన్నారువిద్యార్థులను ఉన్నతమైన వారీగా తీర్చి దిద్దేందుకు మా పాఠశాల బృందం నిరంతరం శ్రమిస్తూనే ఉంటామన్నారు.గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని వారి బాధ్యత మేము తీసుకుంటామని అన్నారు.దాతలు మాట్లడుతూ మా గ్రామ పాఠశాల అబివృద్ధి చేసుకోవడం మా బాధ్యత అని అన్నారు.దాతలకు గ్రామస్తులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జోరుక ఎల్లేష్,గుర్రాల రవి, నీల రాజు,అలకుంట్ల శేఖర్,దేవరాజు సిద్ధిరాములు,అన్నెబోయిన నాగయ్య,వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యయులు నరసింహ రెడ్డి,జైనుల్లఉద్దీన్,మంజుల, పుష్పలత, ఉమారానీ తదితరులు పాల్గొన్నారు..




# సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ గా గోగుల రాఘవ ఏకగ్రీవంగా ఎన్నిక





తల్లాడ 14 ఆగస్టు సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం సమాచార హక్కు సంరక్షణ సమితి కన్వీనర్ గా గోగుల రాఘవ కు నియామక పత్రాన్ని అందించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఆలస్యం విరన్. ఈ సందర్భంగా విరణ్ మాట్లాడుతూ మనదేశంలో విద్యా, వైద్యం ఉచితంగా ఇవ్వాలని, ఇన్ని ప్రభుత్వాలు మారినా సరే ఒక ప్రభుత్వం కూడా విద్య వైద్యం అనేది ఉచితంగా అందించే ప్రయత్నం చేయలేదు. విద్య ఉచితంగా రావడం వలన మన దేశంలో చదువుతున్న నిరుపేద కుటుంబాలలో పుట్టిన పిల్లలు ఉన్నత చదువులు చదివి ఒక స్థాయిలో ఉండగలరని, అదేవిధంగా వైద్యం ప్రతి ఒక్క కార్పొరేట్ ట్ హాస్పిటల్ లలో కూడా ఉచితంగా అందించడం వలన హాస్పటల్ కి సంబంధించిన మేనేజ్మెంట్ డబ్బు కోసం ఆలోచించదు, అందువలన ప్రతి ఒక్కరికి కూడా మెరుగైన వైద్యం అందించే దిశగా వారు ప్రయత్నం చేస్తారని ఆయన మాట్లాడారు. రాఘవ మాట్లాడుతూ నన్ను నమ్మి నాపై ఇంత పెద్ద బాధ్యత ఇచ్చిన నా యొక్క మిత్రుడు ఆలస్యం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా జాతీయ అధ్యక్షులు వైద్యం వెంకటేశ్వర్లు, మరియు రాష్ట్ర అధ్యక్షులు బండమీది అంజయ్య, ఏపూరి సతీష్ కుమార్, గద్దల రమేష్, ఆర్ఎంపి సుభాని, జిల్లా సెక్రెటరీ కందుల నాగభూషణం, ఉమ్మడి ఖమ్మం జిల్లా జనరల్ సెక్రటరీ పూస శ్రీను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ రాంబాబు, సెక్రటరీ కృష్ణ, మరియు ఐ ఎఫ్ ఎల్ కంపెనీ సుధాకర్, బి రమేష్ , మల్లికార్జున చారి, బి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 14,భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అశోక్ నగర్ కొత్త కాలనీ నుంచి ప్రజలు తమ సమస్యలు పై ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని కలిసి వారి సమస్యలను తెలిపారు. గోదావరి పట్టి తగ్గిన తర్వాత బ్లీచింగ్ చేయలేదు మరియు విపరీతమైన దోమలు, విషపురుగులు తిరుగుతున్నాయని ఎమ్మెల్యేకి తెలుపగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సంబంధిత అధికారులతో మాట్లాడి ఇమీడియట్లీగా అక్కడ బ్లీచింగ్ చెల్లి,దోమల మందు స్ప్రే చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొండిశెట్టి కృష్ణమూర్తి, రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, చెగొండి శ్రీనివాస్, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు...

# గొప్ప పరిపాలన. అధ్యక్షుడు సీఎం రేవంత్ రెడ్డి



సి కె న్యూస్ చేగుంట ఆగస్టు 15. రిపోర్టర్ (.కొండి శ్రీనివాస్ ) మెదక్ జిల్లా చేగుంట మండల్. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన 8 నెలల వ్యవధిలోనే 19 కంపెనీలతో ఒప్పందం చేసుకొని రాష్ట్రానికి రూ. 73 వేల కోట్ల రూపాయల విదేశీ పెట్టుబడులు తీసుకురావడం ఆషామాషీ విషయం కాదని అది సీఎం రేవంత్ రెడ్డి కే సాధ్యమని ప్రజలకు మాట ఇస్తే తప్పని మనిషిగా, గొప్ప పరిపాలన దక్షుడిగా తనను తాను నిరూపించుకున్నాడని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ హర్షం వ్యక్తం చేశారు రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి కాదని చేతల ముఖ్యమంత్రి అని కొనియాడారు ఎన్నడూ లేని విధంగా తెలంగాణకు భారీగా విదేశీ పెట్టబడును తీసుకురావడం రేవంత్ రెడ్డి సర్కార్ కి సాధ్యమైందని తెలిపారు భారీ పెట్టుబడులతో విదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకొని స్వదేశానికి తిరిగి వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారికి సాధారణ స్వాగతం పలుకుతున్నానని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి పై %దీ=ా% నేతలు బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని లేనియెడల తెలంగాణ ప్రజలే తగిన బుద్ధి చెప్తారని బుడ్డ భాగ్యరాజ్ హితువు పలికారు

# మోదీ పాలన లో మహిళల మాన..ప్రాణాలకు రక్షణ లేదు.....!

- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళ.
- మహిళా రక్షణ చట్టాలు కాగితాలకే పరిమితం.
- ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం జ్యోతి.
- అట్టహాసంగా ప్రారంభమైన ఐద్వా భద్రాచలం పట్టణ 12వ మహాసభలు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 14,**నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ పాలనలో దేశంలో మహిళల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవిట్టి సరళ ఆరోపించారు. బుధవారం పట్టణంలోని చామర కామర్స్ భవనంలో మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి జీవనజ్యోతి ల అధ్యక్షతన జరిగిన 12వ పట్టణ మహాసభకు ముఖ్య అతిథిగా బుగ్గ వీటి సరళ పాల్గొని మాట్లాడుతూ
పశ్చిమ బెంగాల్లో అత్యంత పాసవికంగా మహిళా జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన మోడీ నోరు విప్పటం లేదని విమర్శించారు. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట మూడు నెలల పాప నుండి 60 ఏళ్ల ముసలమ్మల వరకు ఎక్కడో ఒకచోట అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు చిన్నారులపై అగత్యాలు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. దేశ సంపాదన మొత్తం అదాని అంబానీ లకే దారపోస్తూ దేశం లో రోజురోజుకీ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని అన్నారు. మోదీ మూడోసారి అధికారం చేపట్టాక మైనార్టీ హక్కుల పై మరింతగా దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్య పోరాటాలు నిర్మించేందుకు ఐద్వా సిద్ధంగా ఉందని అందులో భాగంగానే గ్రామ స్థాయి నుండి ఆలిండియా స్థాయి వరకు మహాసభలు ప్రారంభిస్తున్నామని ఈ మహాసభలలో రానున్న రోజులలో మహిళా సమస్యల పరిష్కారానికి కావలసిన కార్యరూపాన్ని రూపొందిస్తున్నామని సరళ స్పష్టం చేశారు.

**మహిళా చట్టాలు కాగితాలకే పరిమితం**

మందలపు జ్యోతి జిల్లా కార్యదర్శి
మహిళల రక్షణ కోసం రూపొందించిన చట్టాలు కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయని మహిళా సంఘం జిల్లా కార్యదర్శి జ్యోతి ఆరోపించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఏర్పడ్డ నూతన ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం ప్రత్యేక కార్యచరణ అంటూ ఏది రూపొందించ లేదని ఆ ఫలితంగా రెండు రాష్ట్రాలలో కూడా మహిళలపై దాడులు రోజురోజుకీ అంతకంతకు పెరుగుతూనే ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటుతుంటే సంపాదన మాత్రం అంతకంతకు తగ్గిపోతుందని గృహిణీల పై ఆర్థిక భారం అంతకంతకు పెరుగుతుందని అన్నారు. మహిళలకు విద్య ఉపాధి రాజకీయాల లో సమాన అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వాలు అధికారంలోకి చేపట్టాక హామీలు విస్మరిస్తున్నారని అన్నారు. అనేక మహిళా ఉద్యమాలకు కేంద్రమైన భద్రాచలం పట్టణ 12వ మహాసభ రెండు రోజులపాటు అట్టహాసంగా నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోబోతున్నామని జ్యోతి తెలిపారు. ఈ మహాసభ కి సీనియర్ నాయకురాలు నాటిన లీలావతి సంఘం జెండాను ఆవిష్కరించగా మహిళా సంఘం పట్టణ కార్యదర్శి డి సీతా లక్ష్మి మూడు సంవత్సరాల కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టారు ఈ మహాసభలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రాధా సక్కుబాయి మచ్చ రమాదేవి ఏజే గౌతమి పుణ్యవతి పూర్ణిమ గణపతి అమ్మ కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ కలహాలతో పురుగుల. మందు తాగి వృద్ధురాలు ఆత్మహత్య



**సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 15 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )**చేగుంట మండల్ బోనాల గ్రామానికి చెందిన బండారి బుచ్చవ్వ భర్త మల్లయ్య వయసు 69 సంవత్సరాలు కులం కురుమ వృత్తి వ్యవసాయం కుటుంబ సంసార విషయాలను మనసులో పెట్టుకొని జీవితంపై విరక్తి చెంది తనకు తానుగా నిన్న తేదీ 13. 8 .2024 నాడు ఉదయం 10:00 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేనప్పుడు ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగడంతో . ఉటహుటిన చికిత్స గురించి నార్సింగి లోని చారి హాస్పిటల్ తీసుకొని వెళ్ళగా అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స గురించి ఉస్మానియా హాస్పిటల్ హైదరాబాద్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 8:46 నిమిషాలకు చనిపోయినది ఆమె భర్త బండారి మల్లయ్య ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు

## రేపటి సీఎం రేవంత్ రెడ్డి సభ ని జయప్రదం చేయండి

- పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన వైరా ఎమ్మెల్యేమాలోత్ రాందాస్ నాయక్



**సికే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాధావత్ హాథిరాం నాయక్ :**వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో రేపు 15-08-2024 నాడు వైరా నియోజకవర్గ హెడ్ క్వార్టర్ నందు జరిగే భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క మరియు రాష్ట్ర మంత్రులు విచ్చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ భారీ సంఖ్య లో పాల్గొని సభ ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి
%చీూజు%:- అందరూ ఉదయం 11 గంటలకు సభ ప్రాంగణం వద్దకు చేరుకోగలరు

## సీతారామ ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాల పనులను సమీక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 14,**
బుధవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్,ఎస్పి రోహిత్ రాజ్ తో కలసి ములకలపల్లి మండలం పూసగూడెం సీతారామ ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం పనుల ను పరిశీలించారు. గురువారం ఆగస్టు 15 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభోత్సవం చేయనున్న సీతారామ ఎత్తిపోతల పథకం పైలాన్ పనులు, పూజ జరుగు ప్రదేశం మరియు పాత్రికేయుల సమావేశం జరుగు ప్రదేశం ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి కార్యక్రమానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులకు ప్రత్యేకంగా విధులు కేటాయించారు. అధికారులు వారు చేపట్టవలసిన పనులు మరియు తీసుకోవలసిన చర్యలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యాచందన, ఇరిగేషన్ అధికారులు మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురం పంప్ హౌస్ ట్రయల్ రన్ విజయవంతం.

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు .



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 14,** సీతారామయ్య ఎత్తిపోతల పథకంలో భాగంగా కమలాపురం వద్ద నిర్మించిన పంప్ హౌస్ 3 ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి పరిశీలించి, పంప్ హౌస్ ట్రైలర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పంప్ హౌస్ 3 లో నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంత మైనదని తెలిపారు.
ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ అడ్వైజర్ పెంటా రెడ్డి మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం బిజెపి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 14,**ఘనంగా హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు స్వతంత్ర సమరయోధులైన తాత గుడి సెంటర్లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహమును నీటితో కడిగి చుట్టుపక్కల ప్రాంతమును పరి శుభ్రపరిచినాము. పూలమాలలతో అలంకరించి నివాళులర్పించినాము. పాత మార్కెట్ లోని మహాత్మా గాంధీ విగ్రహాన్ని శుభ్రపరిచారు. పువ్వుల మాలలతో అలంకరించారు అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహాన్ని పరి శుభ్రపరిచి పూలమాలతో అలంకరించారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ మాట్లాడుతూ. నరేంద్ర మోడీ పిలుపు మేరకు స్వాతంత్రం కోసం. పోరాడి ప్రాణాలు త్యాగం చేసినా మహా పురుషులను స్మరించుకొని. వారి త్యాగాలు నేటి తరానికి తెలియాలనే ఉద్దేశంతో. హర్ గర్ తిరంగా అభియాన్. పేరుతో స్వతంత్ర ఉత్సవాలు జరుపుకోవడం ముఖ్య ఉద్దేశం. జాతీయ జెండాలను పట్టణములో ప్రతి ఇంటి ఇంటికి పంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ. మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్రావు. సీనియర్ నాయకులు. నిడదవోలు నాగబాబు. ఆవుల సుబ్బారావు. మండల ప్రధాన కార్యదర్శి చెలుబోయిన వెంకన్న. యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్. జిల్లా కార్యదర్శి అన్నం హరీష్. యువమోర్చా పట్టణ నాయకులు. అన్నం సాయి లక్ష్మణ్. మోహన్ కృష్ణ. ఓ సాయి. యువరాజ్. దినేష్. గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్. ఓబీసీ మోర్చా నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు. మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు. సమీరా. మండల ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్. కొంజర్ల ముక్తేశ్వరరావు. మండల కార్యదర్శి కనసాని శ్రీనివాస్. వనమా వెంకన్న. తదితరులు పాల్గొన్నారు..

## అన్నం సేవ ఫౌండేషన్ లో కీ"శే" కొల్లా వెంకట భుజంగరావు జ్ఞాపకార్థంగా 10 క్వింటాళ్ల సన్న బియ్యం వితరణ






**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** కీ"శే"కొల్లా వెంకట భుజంగరావు జ్ఞాపకార్థం వారి చిన్న కుమారుడు శ్రీ కొల్లా రఘురాం ( యూఎస్ఏ ) 50వేల రూపాయల విలువ కలిగిన 10 క్వింటాళ్ల సన్న బియ్యాన్ని అన్నం సేవా ఫౌండేషన్ కు వితరణ చేసి అన్నదానము మరియు మిఠాయిలు పంచిపెట్టారు . ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు , ధన్యవాదములు తెలిపారు . ఈ కార్యక్రమంలో దాతలు కొల్లా రఘురాం , అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు , సామాజికవేత్త కడవెండి వేణుగోపాల్ పాల్గొన్నారు .

## వేతనాలు చెల్లించేంత వరకు సమ్మె విరమించేది లేదు..

**కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్న కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్టులో పెట్టాలి**

**కొనసాగుతున్న ఆసుపత్రి కార్మికుల సమ్మె.**

**రెండవ రోజు సమ్మె శిబిరాన్ని ప్రారంభించిన సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 14,**ఆస్పత్రి కార్మికుల వేతనాలను చెల్లించేంత వరకు సమ్మె విరమించేది లేదని కార్మికులు చేస్తున్న పోరాటానికి సిపిఐ ఎం సంపూర్ణ మద్దతు ఇచ్చి అండగా నిలుస్తుందని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. బుధవారం భద్రాచలం ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని రెండవ రోజు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మచ్చ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ గత మూడు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉండటం వలన కార్మికులకు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువై, ఇంటి అద్దెలు కట్టలేక కిరాణా సరుకులు కొనలేక అప్పులు ఇచ్చేవారు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మికులు అనివార్య పరిస్థితులలో సమ్మెకు దిగినారని కనీస వేతనం 26,000/- ఇవ్వాలని చెప్పి అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న పని భద్రత కల్పించాలని ఈఎస్ఐ సౌకర్యం పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఎన్నో సంవత్సరాలుగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న గత ప్రభుత్వం గాని ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గాని కార్మికుల సమస్యలను పెడచెవిన పెడుతున్నదని విమర్శించారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా కార్మికులకు ఏమి ఒరిగేది లేదని ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని వెంటనే మూడు నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలు విడుదల చేసే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తారని దీనికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని భవిష్యత్తులో కూడా వారి పోరాటాల కు పూర్తిస్థాయి మద్దతు ఇస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి సిఐటియు పట్టణ నాయకులు బి శరత్ బాబు, వైవి రామారావు ,పి సంతోష్, నాగరాజు ,లక్ష్మణ్ మరియు కార్మిక సంఘం నాయకులు రమాదేవి, రమణమ్మ, గీత ,నిర్మల, కుమారి, మెహబూబ్, నాగరాజు, నరసింహారావు, నరేంద్ర, భాస్కర్, రమేష్ మరియు కార్మికులందరూ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్లలో తల్లాడ తహాశీల్దార్ రవికుమార్..



**తల్లాడ ఆగస్టు 14 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 15వ తేదీన వైరాలో రెండు లక్షల రైతుల రుణమాఫీ చేసే కార్యక్రమంలో భాగంగా వైరాలో నిర్వహించే ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లలో తల్లాడ తాహాశీల్దార్ రవికుమార్ బుధవారం విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు కేటాయించిన ఏర్పాట్లను పనులను పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండే గ్రీన్ రూమ్ ఏర్పాట్లను ఆయన పరిశీలిస్తున్నారు. ఆయనతోపాటు జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తిలకు ఈ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా వారు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

## 151 బెటాలియన్ ఆధ్వర్యంలో ఇంటింటా త్రివర్ణ పతాకం రెపరెపలు..

- ప్రతి అభివృద్ధికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాం.. 151 సెంటర్ ఫోర్స్ కమాండెంట్ రాజీవ్ కుమార్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 14,** చర్ల మండల పరిధిలోని కలివేరు 151 సిఆర్పిఎఫ్ బెటాలియన్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కమాండెండెంట్ రాజీవ్ కుమార్ ఆధ్వర్యంలో కలివేరు సత్య నారాయణపురం లో ప్రచారం నిర్వహించారు. 78వ స్వాతంత్ర దినోత్సవం 151 బెటాలియన్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కమాండెంట్ రాజ్ కుమార్ ద్వితీయ కమాండెంట్ సండే నితిన్ శివదాస్ నేతృత్వంలో హర్ ఘర్ త్రివర్ణ పతాకం ఇంటింటా ప్రసారం నిర్వహించి పాఠశాలల్లోనూ త్రివర్ణ పతాకం ఎగరవేశారు అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమాండెంట్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ. మీ పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని ఉజ్వలంగా మార్చుకోవాలని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని మీకు అన్ని విధాల సహాయం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు కేంద్ర రిజర్వ్ పోలీస్ రాష్ట్ర పోలీస్ దళం ప్రతి అభివృద్ధి పనికి సహకరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ప్రజా సంక్షేమం ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు సహాయం అందించడమే మా లక్ష్యం మన్నారు ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ 151 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ శుభం కుమార్ ఇన్స్పెక్టర్ అభిషేక్ చౌదరి జవాన్లు సిఆర్పిఎఫ్ సిబ్బంది కలివేరు గ్రామపంచాయతీ సర్పంచ్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పీకే ఓసి మడ్ క్లీనింగ్ కాంటాక్ట్ కార్మికుల టెండర్ కొనసాగింపు చర్యలు చేపట్టాలి.

● ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 14,** పీకే ఓసి మడ్ క్లీనింగ్ కాంటాక్ట్ కార్మికుల టెండర్ కొనసాగింపు చర్యలు చేపట్టాలనీ కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేసారు ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ మణుగూరు ఏరియా పీకే ఓసి భారీ యంత్రాల మడ్ క్లీనింగ్ టెండర్ రోజుకి ముప్పయి మంది కాంటాక్ట్ వర్కర్లను సప్లై చేసే విధంగా సంబంధించిన కాంట్రాక్టర్ దొమ్మేటి రవికి టెండర్ గురువారం నాటికి రెండు సంవత్సరాలు పూర్తి అయినదనీ మరలా కొత్త టెండర్ ఖరారు చేయవలసి ఉండగా ఎందుచేతనో జాప్యం జరిగిందనీ. భారీ యంత్రాల నిర్వహణకు ఆటంకం కలగకుండా మూడు నెలలకు కొనసాగింపు అనుమతులు ఇవ్వవలసి ఉండగా సాంకేతిక కారణాలతో అది కూడా అనుమతులకు కొత్తగూడెంలో ఆలస్యం అవుతొందని తెలిసిందనీ. ఈ టెండర్ పైనే ఆధారపడి సుమారు 42 మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉపాధి పొందుతున్నారు అంతే కాకుండా భారీ యంత్రాల నిర్వహణకు కూడా కొంత ఇబ్బంది కలిగే అవకాశం కూడా ఉంది దయచేసి కొత్త టెండర్ ఖరారు అయ్యే వరకు ఈ టెండర్ ని కొనసాగించే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు అంగోత్ మంగీలాల్, మడ్ క్లీనింగ్ కాంటాక్ట్ కార్మికులు మాలోత్ రవి, వట్టం నరేష్, కాంతారావు, వర ప్రసాద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియ వ్యాధితో బాధపడుతున్న బాబుకు ఏ పాజిటివ్ బ్లడ్ రక్తదానం.

● మరోసారి మానవత్వం చాటుకున్న పాకాల శివ బ్రదర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 14,** భద్రాచలం పట్టణానికి చెందిన 12 సంవత్సరాల వయసు గల బాబు క్రాంతి కిరణ్ తల సేమియా వ్యాధితో బాధపడుతూ నీరజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు., ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించు కోవలసిన పరిస్థితి. రక్తం కోసం గత ఐదు రోజులుగా ప్రయత్నం చేస్తున్న కూడా దొరకక ఇబ్బంది పడుతున్న పరిస్థితిని మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పాకాల శివకి తెలియజేయగా వెంటనే స్పందించి నేనిస్తానంటూ నేనున్నానంటూ ముందుకు వచ్చి స్థానిక రెడ్ బ్లడ్ బ్యాంక్ నందు ఏ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేసి బాబును ఆదుకున్నారు ఈ సందర్భంగా రక్తదాతకు ట్రస్ట్ నిర్వహినప్పుడు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

## కోర సోమయ్య గారు నాలుగో వర్ధంతి సందర్భంగా



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**కూర సోమయ్య గారి నాలుగో వర్ధంతి సందర్భంగా కుమారులు అల్లుడు బిడ్డ జిల్లా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కోరభిక్షపతి లక్ష్మీ గారు కోరే వెంకన్న పద్మ గారు కోరే బీరప్ప సరిత గారు జిల్లా రైతు సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం అలివేలు గారు మరియు కోరే శ్రీకాంత్ గారు తదితరులు పాల్గొన్నారు

## షెడ్యూల్ క్యాస్ట్ ప్రజలకు అండగా నేషనల్ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ బాబు.

● డాక్టర్ సునీల్ కుమార్ బాబుకి కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఆగస్టు 14,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెండు నెలలో ఇద్దరూ షెడ్యూల్ క్యాస్ట్ అధికారులు ఒకరు ఆత్మ హత్య చేసుకుంటే మరొకరు మనోవేదనతో అగ్రకుల రాజకీయ నాయకుల వేధింపుల తో జిల్లా అధికారుల వేధింపులతో సరెండర్ చేసే అధికారం లేని కలెక్టర్ తన అధికారాలను దుర్వినియోగం చేస్తూ బోడ కుమార స్వామి నిండు ప్రాణాలను బలి తీసుకున్నారని ఈ విషయంలో నేషనల్ ఎస్సీ కమిషన్ బాధితులకు ఎంత అండగా ఉందని నేషనల్ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ బాబు సంఘాల తరపున చిన్న ఫిర్యాదు అందగానే నేరానికి పాల్పడిన వారు ఎంత పెద్ద వారైనా డిజిపి కి ఇతర అధికారులకి ఉత్తర ప్రత్యుత్తరాలు రాస్తూ పేద షెడ్యూల్ క్యాస్ట్ ప్రజలందరి కీ అండగా ఉన్న నేషనల్ ఎస్సీకమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ బాబుని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

## సింగరేణి వాషింగ్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులకు రెయిన్ కోట్లు అందజేత.

ముఖ్య అతిథిగా మెయింటినెన్స్ సెక్షన్ ఇన్ ఛార్జ్ మనోహర్ చేతుల మీదుగా అందజేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 14,** సింగరేణి కాలరీస్ పీకే ఓసి సెక్షన్ 2 వాషింగ్ ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్టర్ బి కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో రెయిన్ కోట్లు అందజేశారు భారీ యంత్రాల నిర్వహణ సెక్షన్ ఇంచార్జ్ అధికారి మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొని తమ చేతుల మీదుగా రెయిన్ కోట్లు కాంటాక్ట్ కార్మికులకు అందజేశారు. ప్రతి సంవత్సరం సకాలంలో కాంట్రాక్ట్ వర్కర్లకు రెయిన్ కోట్లు అందజేస్తున్న కాంట్రాక్టర్ కృష్ణ ను ఆయన అభినందించారు. వాషింగ్ ప్లాంట్ వద్ద వర్షాకాలంలో కాళ్లు జారిపోయే అవకాశం ఉంటుందని భారీ యంత్రాలు ఏకేటప్పుడు కానీ దిగేట సమయం లో కానీ ప్లాట్ ఫామ్ వద్ద కానీ తగు జాగ్రత్తలు పాటించాలని ప్రతిరోజు ఎస్ఓపి చదవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ బి కృష్ణకుమార్, వాషింగ్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులు గుగులోత్ కస్మా,నాగేశ్వరరావు, ప్రసాద్, తిరుపతి, రాజు, మహర్షి, దేవేందర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ లో మెరిట్ కం సీనియర్టీ విధానం రద్దు చేయాలి



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** ఎస్సి ఎస్టీ భువనగిరి డివిజన్ సర్వసభ్య సమావేశం లో విద్యుత్ ఉద్యోగ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని ఎస్వి హెూటల్ లో జరిగిన భువనగిరి డివిజన్ ఎస్సి ఎస్టీ విద్యుత్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం లో విద్యుత్ శాఖ లో మెరిట్ కం సీనియర్టీ విధానాన్ని రద్దు చేయాలనీ ఎస్సి ఎస్టీ ఉద్యోగ సంఘం సభ్యులు ఏక గ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది,నాయకులు మాట్లాడుతూ 2003 నుండి రాజ్యాంగం ప్రకారం ఉన్న రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు లో ఉన్న దానిని కుట్ర పూరితంగా కొన్ని సంఘాలు ఎస్సి ఎస్టీ ఉద్యోగులకు వచ్చే ప్రమోషన్ లను చూసి ఓర్వలేక ఇలా చేస్తున్నాయి కాబట్టి విద్యుత్ శాఖ యాజమాన్యం ఎస్సి ఎస్టీ లకు అన్యాయం జరుకుండా చూడాలని కోరినారు, అలాగే ఇదే విషయం పై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 21-08-2024 బుధవారం రోజున విద్యుత్ సౌధ వద్ద మహా ధర్నా ద్వారా ఎస్సి ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సత్తా చాటుతామని అన్నారు ఈ సమావేశానికి భువనగిరి డివిజన్ అధ్యక్షులు ఎస్ జైపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు రవీందర్ ప్రధాన కార్యదర్శి బోట్ల రాజేష్ భువనగిరి డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ బాలెంల దుర్గయ్య, కార్యదర్శి శ్రీనివాస్ జిల్లా నాయకులు జే ఏవో మల్లేశం మరియు విద్యుత్ ఉద్యోగ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా బి శ్రీనివాస్



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఆగస్టు 14** హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజూర్నగర్ ప్రిన్సిపాల్ గా బి శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఇప్పటి వరకు హుజూర్ నగర్ లో విధులు నిర్వహిస్తున్నటువంటి ఎం. భీమార్జున రెడ్డి మిర్యాలగూడెం బదిలీపై వెళ్లడంతో విద్యాశాఖ కమిషనరేట్ నుంచి శ్రీనివాస్ ను ప్రిన్సిపాల్ గా నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన బి. శ్రీనివాస్ ను కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రియాంక, రామారావు, సునంద, డాక్టర్ నాగేష్, బాలరాజు, శ్రీనివాసరావు, నాగార్జున, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు మాలతి, మట్టయ్య యోగి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలి.

తెలంగాణ రాష్ట్ర రజక రిజర్వేషన్ సమితి అధ్యక్షులు గోపి రజక.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 14.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అధ్యక్షులు గోపి రజక కొడంగల్ నివాసి మీడియాతో మాట్లాడుతూ.

. అసెంబ్లీలో రజక కులస్తుల సంక్షేమ పథకాలతో పాటు ఎస్సీ జాబితాలో తక్షణమే చేర్చే తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని. ఇందిరాగాంధీ తీసుకొచ్చిన 56/1984 ఆర్డినెన్స్ ద్వారా దేశంలో ఉన్న 18 రాష్ట్రాలు దోబీలు ఎస్సి హెూదానీ పొందగలిగాయని మిగతా 11 రాష్ట్రాలు పొందలేకపోయారని తెలంగాణ రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చి ఇందిరమ్మ కళలు సహకారం చేయాలని రేవంత్ రెడ్డిని ఈ సమావేశంలో కోరుతూ మాట్లాడినారు.


ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బండి రాల సుశీల జిల్లా ఉపాధ్యక్షులు ఎలిమినేటి వెంకటేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో మైసోల్ల మచ్చగిరి గణేష్ యాదగిరి జాంగిర్ శ్రీనివాస్ బొడ్డుపల్లి సాయిలు అమనగంటి దేవరాజు అంబటి ఆంజనేయులు గొలనుకొండ శేఖర్ గొలనుకొండ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జెపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు చేయూత



**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్తుహోతిరాం నాయక్ :**ఇదివలే కురిసిన భారీ వర్షాలకు ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం అల్లూరు గ్రామం పూర్తిగా నీటి మునిగింది , విషయం తెలుసుకున్న జేపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు వారికి నిత్యవసర వస్తువులను, భోజనం ఏర్పాటుచేసి మానవత్వం చాటుకున్నారు . వరద ఉధృతి కారణంగా సర్వస్వం కోల్పోయిన అల్లూరు గ్రామాన్ని పరిశీలించి దాతల సహకారం కోరారు. సామగ్రిని వారికి అందజేయడం తృప్తికరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టీఫెన్ దొర, ఫాదర్ జాన్సన్, సుధాకర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి శివాలయంలో రు ద్ర హెూమం



**యాదాద్రి యాదగిరిగుట్ట సీకే న్యూస్ ఆగస్టు 14:**యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కొండపై వేంచేసి ఉన్న శ్రీ పర్వతవర్థిని రామలింగేశ్వర స్వామి ఆలయములో ఆలయ అర్చకులు బుధవారం నిత్య రుద్రహెూమం ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి ఆరాధన చేసి రుద్రుడికి. హెూమ ద్రవ్యాలతో పూర్ణా హుతి చేశారు. వెయ్యి రూపాయలు టికెట్ పొంది హెూమంలో పాల్గొన్న భక్తులకు లడ్డు ప్రసాదం.శేష వస్త్రం. కనుమ తో పాటు స్వామివారి వేద ఆశీర్వచనా లు అందజేశారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు కెనరా బ్యాంక్ ఆర్థిక సహాయం




**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఆగస్టు 14:**కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి పథకం ద్వారా హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు విద్యా జ్యోతి పథకం ద్వారా బ్యాంకు మేనేజర్ బాలాజీ నాయక్ 16 వేల రూపాయలను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎమ్ జయవాణి మాట్లాడుతూ కెనరా బ్యాంక్ తమ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులకు ఆర్థిక సాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, బయ్యారపు శ్రీదేవి, కొండా వెంకటేశ్వర్లు, మాతంగి ప్రభాకర్, ప్రసాద్,విజయలక్ష్మి, శైలజ,జనార్ధన్ రెడ్డి, అస్మా ముబీన్,(పాశం శేఖర్ పాల్గొన్నారు.

# చర్ల మండలంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి.

# మెడికల్ సిబ్బందిని పెంచాలి.

- పి వై ఎల్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 14,**చర్ల మండలంలో ప్రజలు గత కొంతకాలంగా కురిసిన భారీ వర్షాల మూలంగా పంచాయతీ సెక్రటరీలు సరిగా లేక స్వచ్ఛ తనం లేక బ్లీచింగ్ పౌడర్ చల్లక పోగా పూర్తిగా ఏజెన్సీ చర్ల మండల మైన గ్రామాలలో ప్రజలు విష జ్వరాలతో తీవ్రమైన నొప్పులతో ప్రజలు మంచాన పడి ఉన్నారని కదలలేని పరిస్థితిలో ఉన్నారని ఆస్పత్రికి వచ్చే పరిస్థితి కూడా లేదని వారికి తక్షణమే వైద్య సౌకర్యం కల్పించాలని గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని పివైఎల్ ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు. మండలంలో ఉన్న ప్రధాన ఆసుపత్రిలో డాక్టర్లను స్టాఫ్ నర్సుల్ని సిబ్బందిని మంచినీటి సౌకర్యాన్ని స్కానింగ్ మెడికల్ షాపుల్ని ఏర్పాటు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్,తరుపున లిచర్ల తహసిల్దార్ శ్రీనివాస్ కి వినతి పత్రం సమర్పించారు.

ఐటిడిఏ కూడా జోక్యం చేసుకొని ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా సాంస్కృతికంగా వెనకబడి నటువంటి చర్ల మండలం పై దృష్టి సారించాలని రెక్కాడితే డొక్కాడని ప్రజలు ఎక్కువ మంది ఉన్నారని ఆ ప్రజలకు వైద్యం గురించి తెలియదని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నటు వంటి అన్యం పుణ్యం తెలవని ప్రజలు వారిని చైతన్య పరిచి వైద్య సౌకర్యాలని సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో పి వై ఎల్ మండల నాయకుడు కారం సురేష్ పిడిఎస్యు మండల నాయకుడు ఇరుప రాజేష్ శ్యాంసుందర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ సార్ మా గ్రామాన్ని సందర్శించండి



- విన్నపం ఓ పోరాటం
- చికూరి లీలావతి
- విష జ్వరాలతో గోపాలపురం
- వైద్యానికి వేళల్లో ఖర్చు పెట్టిన తగ్గని జ్వరాలు

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఆగస్టు 14:** హుజూర్ నగర్ మండలం గోపాల పురం గ్రామ ప్రజలు గత 20 రోజులుగా ప్రతి ఇంట్లో అందరూ విష జ్వరాలతోఅనారోగ్య పాలై గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు వైద్య బృందం ఆశ వర్కర్లు గోపాలపురం పరిశీలన చేయడం జరిగింది. విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు. తెలిపారు

విష జ్వరాల వల్ల ప్రతి ఇంట్లో హాస్పిటల్ ఖర్చు 30 నుంచి 50 వేలు దాకా ప్రతి ఖర్చయినాయని అయినా జరాలు తగ్గుముఖం పట్టలేదు. ప్రజలు విపరీతమైన నొప్పులతో, మఖాన దద్దుర్లతో నడిచే ఓపిక కూడా కోల్పోతున్నారు మా గోపాలపురం గ్రామం తో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాలు కూడా విశ్వ జ్వరాలతో అతలాకుతలమవుతున్నారు. వివిధ శాఖలకు సంబంధించిన వైద్య, నీటి, వాయు కాలుష్య అధికారులు విష జ్వరాలు కారణాలు పరిశీలించే విధంగా జిల్లా కలెక్టర్ ని కోరుతున్నాం. కలెక్టర్ ఒకసారి మా గోపాలపురం పాటు చుట్టుపక్కల గ్రామాలను ప్రత్యేకంగా వచ్చి పరిశీలించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మరణించిన వ్యక్తి కుటుంబానికి సాయం అందించిన. లక్ష్మణ్ సెట్

**సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 15 రిపోర్టర్ కొండి శ్రీనివాస్:**చేగుంట మండలం బోనాల గ్రామంలో ఇటీవల మరణించిన కుమ్మరి స్వామి కుటుంబాన్ని పరామర్శించి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బోనాల రైస్ మిల్ ఇమ్మడి లక్ష్మణ్ సేటు మరియు బోనాల కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కలిసి 50 కిలోల బియ్యంను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విలేజ్ ప్రెసిడెంట్ కొల్లూరు రమేష్ వైస్ ప్రెసిడెంట్. బంజ సంతోష్ యువజన నాయకులు జురు సంతోష్ పోతుల ప్రశాంత్ కిసాన్ అధ్యక్షుడు ఎల్లమైన స్వామి మైనార్టీ అధ్యక్షుడు అక్బర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతుల రాజ్యం ఎర్రగుల స్వామి అల్లి లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హర్ ఘర్ తిరంగ్ , వ్యాసరచన పోటీలు..

**పెడన, సికె న్యూస్ :-** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ ఆర్ట్స్ వారి సారధ్యంలో పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు బుదవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో దాదాపు 100 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వ్యాసరచన పోటీలో విజేతల్ని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ జగన్ మోహన రావు ప్రకటించారు. పాఠశాల స్థాయిలో జి దేవి,పి.గీతాశ్రీ, ఎం ప్రజ్ఞ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందారు. జూనియర్ కళాశాల స్థాయిలో పి.హాసిని,షేక్ బోనిషన్,బి.లక్ష్మి మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు.డిగ్రీ స్థాయిలో సుధీర్,సుధారాణి, సునీత మూడు స్థానాల్లో నిలిచారు. ఈరోజు జరిగిన క్విజ్ పోటీలో శ్రీనివాస్,సంతోష్,అంకిత టీములు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.గురువారం జరుగబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జరిగే వేడుకలో విజేతలకు బహుమతి ప్రధానోత్సవం జరగనుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. జగన్ మోహన రావు తెలియచేశారు విజేతలంతా రేపటి దినాన జరుగబోయే కార్యక్రమంలో పాల్గొని సర్టిఫికెట్ ను , బహుమతి కూడా స్వీకరించాల్సిందిగా విజేతలకు ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. అలాగే నషా ముక్త్ భారత అభియాన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాలు పెంపొందించుకోవాలని, అంకితభావంతో,క్రమశిక్షణతో అందరూ మెలగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కళాశాల మైదానంలో విద్యార్థినీ విద్యార్థులంతా దేశ సమైక్యతను చాటి చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులు అంతా మాదకద్రవ్యాలకి దూరంగా ఉండాలని, భవిష్యత్తును బంగారమయం చేసుకోవాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బి. దేవజయరాజు,డాక్టర్.జి.బి ఆనంద్ కుమార్,ఆర్. హిమాలి నీ దేవి,సుజాత,జ్యోత్స్న, చలం ప్రసాద్ లతోపాటు పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులంతా ర్యాలీగా ఏర్పడి,కళాశాల తో పాటుగా దేశ పతాకం యొక్క గొప్పతనాన్ని చాటుతూ నగర వీధుల్లో తిరుగాడారు. ప్రతి ఇంటి మీద కూడా భారత పతాకం రెపరెపలాడుతూ ఎగురవేయాలనీ పిలుపునిచ్చారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్.డాక్టర్ జిబి.ఆనంద కుమార్ సారధ్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది.

# లైన్మెన్ నిర్లక్ష్యం వినియోగదారులకు శాపం

**అనకాపల్లి సికె న్యూస్** విద్యుత్ సమస్యల వల్ల గృహోపకరణాలు కాలిపోతున్న అధికారులు స్పందించడం లేదని బాధితులు బుడ్డిగా త్రినాధ్ విలేకరులకు తెలిపారు. ఈ సమస్యపై విలేకరులకు తెలపడం విలేకరులు కథనాల ప్రచురించడంపై విద్యుత్ అధికారులకు కోపంతో ఓవర్లు పేరుతో 15000 కట్టాలని నోటీసు పంపించారని బాధితులు ఆవేదన వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని తురువోలు పీడర్ పరిధిలోని తంగుడు బిల్లి పరిసర ప్రాంతంలో తరచూ విద్యుత్ ట్రిప్ అవుతుందని, విద్యుత్ స్తంభాలు వాలిపోయి ఉండటం వల్ల వైర్లు ప్రమాద స్థాయిలో ఉన్నాయని, విద్యుత్ ట్రిప్పు అవుతూ మంటలు చెల్లరేగి టీవీలు ఫ్రిజ్లు లైట్లు, ఫ్యాన్లు కాలిపోతున్నాయని దీనివల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందని తంగడుబిల్లి గ్రామస్తులతో పాటు తంగడపల్లి సమీపాన ఉన్న చీడకాడకు చెందిన బుడ్డిగా త్రినాథ్ గత ఏడాది అక్టోబర్ 18న చీడికాడల నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఇదే కాకుండా చీడికాడ విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు తెలిపిన స్పందన కరువైందని. జగనన్నకు చెబుదాం లో ఫిర్యాదు చేసిన ఫలితం కనిపించలేదని ఆయన విలేకరులకు తెలిపారు. విద్యుత్ వైర్లు ట్రిప్ అవుతూ తమకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని అధికారులు స్పందించి తమకు మెరుగైన సేవలు అందించాలని ఆయన కోరారు. అయితే ఈ విషయమై చీడికాడ సబ్ స్టేషన్ విద్యుత్ శాఖ ఏఈ నీ అప్పట్లో విలేకరులు ఫోన్లో సంప్రదించగా తమ దృష్టికి వచ్చిందని, సంబంధిత కాంట్రాక్టుకు తెలియపరచడం జరిగిందని, విద్యుత్ వైర్లు లూజుగా ఉండడమే కాకుండా స్తంభాలు వాలిపోయి ఉండటంవల్ల వాటిని సరిచేయాల్సిందిగా కాంట్రాక్టర్కు ఆదేశించడం జరిగిందని, కాంట్రాక్టర్కు ఖాళీ లేకపోవడం వల్ల పనులు జాప్యం జరుగుతున్నాయని త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. అయితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి ఏడాది దాటుతున్న సంబంధిత అధికారులకు స్పందన కరువైంది, సమస్య పరిష్కరించకపోగా, బాధితుడు తన గోడును విలేకరులకు తెలిపి పత్రికల్లో కథనాలు ప్రచురితం చేశాడని కక్షతో ఓవర్ లోడ్ పేరుతో బాధితునికి 15000 కట్టాలని నోటీసు జారీ చేయడం గమనార్హం. లైన్మెన్ నిర్లక్ష్యం పుణ్యమా అని సమస్య తలెత్తితే దానిని పరిష్కరించకపోగా బాధితునికి జరిమానా విధించడం వెనక ఆంతర్యం అంతచికడం లేదు. చీడికాడ ఉపకేంద్రం ఏఈ నిరంకసత్వం వల్ల వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని, తనకు నచ్చినట్లు విధులు నిర్వహిస్తున్నారని, బాధితులు పత్రికలకు తెలిపితే తనకు అనుకూలమైన వ్యక్తులతో తనకు అనుకూలంగా సంతకాలు చేయించి ఉన్నతాధికారులకు నివేదించి తన ఉద్యోగాన్ని కాపాడుకుంటున్నారని బాధితులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

## ప్రార్థించే పెదవులకన్నా - సాయంచేసే చేతులు మిన్న : సెయింట్ జాన్స్ డైరెక్టర్ సాబు జాన్ .



**పెడన, సికె న్యూస్ :-** ప్రార్ధించే పెదవులకన్నా - సాయంచేసే చేతులు మిన్న అని విద్యార్ధులు నిరూపించారని సెయింట్ జాన్స్ ఇంగ్లీషుమీడియం హైస్కూల్ డైరెక్టర్ సాబు జాన్ అన్నారు .కొద్దిరోజుల క్రితం కేరళ రాష్ట్రంలోని వైనాడ్ ప్రాంతం వరదల భీభత్సానికి అతలాకుతలమై ధీనస్థితిలో ఉన్న అభాగ్యులకు తమకు తోచిన సహాయసహకారాన్ని అందించాలనే ధృడసంకల్పంతో సిద్ధమైన సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్ధులు 50 వేల రూపాయల నగదును సేకరించి బుధవారం పాఠశాల డైరెక్టర్ సాబు జాన్ కు అందజేశారు .ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సాబు జాన్ మాట్లడుతూ చిన్నారులు విద్యార్థి దశనుంచే సేవామార్గంలో పయనించడం చాల అనందంగా ఉందన్నారు .గతంలో వివిద రాష్ట్రలో సంభవించిన ప్రకృతి విలయతాండవంలో దిక్కుతోచని స్థితిలో ఉన్న అభాగ్యులకు ఇదే విధంగా విద్యార్ధులు ముందుకు వచ్చి వారికి తోచిన విధంగా నగదును సేకరించి ఆయా రాష్ట్రల ముఖ్యమంత్రుల సహయ నిధులకు చెక్కు రూపేణా పంపించడం జరిగిందన్నారు.అదే విధంగా ఈ రోజు విద్యార్ధులు సేకరించిన 50 వేల రూపాయల నగదును చెక్కు రూపంలో కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి సమయానిధికి జమచేయడం జరిగిందన్నారు .ఇంతటి సేవామార్గంలో ముందుకు వెళుతున్నా విద్యార్థిని ,విద్యార్ధులను పాఠశాల డైరెక్టర్ సాబు జాన్,ప్రధానోపాధ్యాయురాలు ఝున్సీ సాబు ,ఉపాధ్యాయిని ,ఉపాద్యాయులు అభినందనలతో ముంచెత్తారు .

## ప్రజలకు మెరగైన వైద్య సేవలు అందించాలి : జాయింట్ డైరెక్టర్ రమేష్ ....



**పెడన, సికె న్యూస్ :-** ఆంధ్రప్రదేశ్ 104 ప్రోగ్రామ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బుధవారం మండల పరిదిలోని చోరంపూడి గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం నిర్వహించారు. ఉచితంగా ప్రజలకు ఇస్తున్న మందులు గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డ్స్ తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగ డాక్టర్ రమేష్ మాట్లడుతూ అన్నిరకాల మందులు అందుబాటులో ఉండాలన్నారు.అవసరమైన వారికి బిపి , డయాబెటిస్, హీమోగ్లోబిన్ వంటి పరీక్షలు చేవలసిందిగా అదేశించారు. గ్రామ ప్రజలకు మెరగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టవలసిందిగా అదేశించారు.ఇక్కడ జరుగుతున్న వైద్య సేవలు గురించి ప్రజలను అడిగి తెలుసుకునీ సంతృప్తి వ్యక్తపరచడ మైనది. ఈ కార్యక్రమంలో పెద తుమ్మిడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు కె .సువర్చల మరియు వి.జయశ్రీ,చిన్ని కృష్ణ , టిబి కంట్రోల్ అధికారి చిన్ని కృష్ణ,మచిలీపట్నం,లాబ్ సూపర్ వైజర్ రమేష్ మచిలీపట్నం, ఎం పి హిచ్ ఇ ఓ ఏడుకొండల రావు, హెల్త్ సూపర్ వైజర్ ఎం ఏసుదాసు,ఎం ఎల్ పి హిచ్ అఖిల, శివ కుమార్ టిబి సూపర్ వైజర్, హెల్త్ అసిస్టెంట్ రాజారావు, ఎ ఎన్ ఎం ఇందిర, 104 ఫార్మసిస్ట్ విజయ్ శ్రీహరి,ఆశా కార్యకర్తలు పాల్గోన్నారు .

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు విజయ్ కుమార్





**కలిదిండి, సికె న్యూస్** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం గుర్వా వాయి పాలెం గ్రామ శివారు మద్వానిగూడెం గ్రామానికి చెందిన జనసేన నాయకులు కురేళ్ల తంబి బాబు, సుమిత్ర దంపతుల కుమారుడు హేమ తేజ మొదటి జన్మదిన వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన టిడిపి జనసేన బిజెపి నాయకులు జక్కుల విజయకుమార్, గరికిముక్కుల నరేష్, వట్టిప్రోలు ఆనంద్, మానికొండ రాజారావు, గరిగిముక్కల తంబి వికాస్ కరెళ్ళ చిరంజీవి , మరియు కార్యకర్తలు అభిమానులు.

# గుండెల్లో గుచ్చుకునేలా ఆ నవ్వేంటి మీనాక్షి..

నియాన్ మోనోకినిలో సోనాలి రౌత్ సిజిల్స్





ఇటీవల కాలంలో బాగా పాపులర్ అయిన బ్యూటీలలో మీనాక్షి చౌదరి టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ ఎలాంటి డ్రెస్ లో కనిపించినా కూడా కుర్రాళ్ళ మనసును ఇట్టే దోచేస్తూ ఉంటుంది. సినిమాల కంటే ఆమె సోషల్ మీడియాలోనే తన గ్లామరస్ ఫోటోలతో ఎక్కువగా తన ఫ్యాన్ ఫాలోవర్స్ ను పెంచుకుందని చెప్పవచ్చు. మిస్ ఇండియా హర్యానా లో కూడా అమ్మడు కిరీటం అందుకున్న విషయం తెలిసిందే.

మోడల్ గా మంచి గుర్తింపును అందుకున్న తర్వాత సినిమా ఇండస్ట్రీలో చాలా తొందరగానే అడుగుపెట్టింది. 2019లో హిందీలో అప్ స్టార్ట్స్ అనే సినిమా ద్వారా వెండితెరకు పరిచయమైంది. ఇక ఆ తర్వాత టాలీవుడ్ వైపు యు టర్న్ తీసుకున్న ఈ బ్యూటీ సక్సెస్ ఫెయిల్యూర్ తో సంబంధం లేకుండా అవకాశాలను సొంతం చేసుకుంది. తెలుగులో ఆమె చేసిన మొదటి సినిమా ఇచ్చట వాహనములు నిలుపరాదు.

ఆ తర్వాత రవితేజ ఖిలాడి సినిమాలో కూడా నటించింది. ఇక హిట్ 2, గుంటూరు కారం సినిమాలలో కూడా మెరిసిన మీనాక్షి ఓ వర్గం ప్రేక్షకులను ఎంతగానో ఎట్రాక్ట్ చేసింది. ఇక సోషల్ మీడియాలో అప్పుడప్పుడు పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరైనా సరే షాక్ అవ్వాల్సిందే. అమ్మడు తన నవ్వుతోనే కుర్రాళ్ళ గుండెలను మాయ చేస్తోంది అని చెప్పవచ్చు.రీసెంట్ గా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలలో పెద్దగా గ్లామర్ హైలెట్ కాకపోయినప్పటికి కూడా తన నవ్వుతూనే మైమరిపించింది. దీంతో ఫాలోవర్స్ చాలా పాజిటివ్ గా రియాక్ట్ అవుతూ ఉన్నారు. నీ నవ్వుతూనే గుండెల్లో గుచ్చేస్తున్నావు అంటూ మరికొందరు కామెంట్ చేస్తున్నారు. ఇక ఈ బ్యూటీ సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం చాలా బిజీగా కనిపిస్తోంది.

మట్కా సినిమాతో పాటు లక్కీ భాస్కర్ సినిమా కూడా లిస్టులో ఉంది. ఇక విజయ్ %+ూాూ% సినిమాలో కూడా ఒక స్పెషల్ పాత్రలో కనిపించబోతోంది. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర సినిమాలో కూడా ఒక క్యారెక్టర్ చేయబోతున్నట్లు రీసెంట్ గా వివరణ ఇచ్చింది. మొత్తానికి అమ్మడు ఇండస్ట్రీలో అయితే చాలా బిజీగా కనిపిస్తోంది. ఇక రాబోయే సినిమాలలో ఏ ఒక్కటి సక్సెస్ అయినా కూడా ఆమె రేంజ్ అమాంతంగా పెరిగిపోతుంది అని చెప్పవచ్చు. మరి ఈ బ్యూటీ లక్కు ఎలా ఉందో తెలియాలి అంటే మరి కొంత కాలం ఆగాల్సిందే.



అభిమానులు షెహనాజ్ గిల్ రెడ్ డ్రెస్ లుక్‌ని ఇష్టపడుతున్నారు!

# ఆ హీరో కథ అటు ఇటు తిరిగి నితిన్ వద్దకు..



యంగ్ హీరో నితిన్ ప్రస్తుతం వెంకి కుడుముల దర్శకత్వంలో రాబిన్ హుడ్ మూవీ చేస్తున్నారు. డిసెంబర్ 20న ఈ చిత్రం రిలీజ్ కాబోతోంది. అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. దీంతో పాటు వేణు శ్రీరామ్ దర్శకత్వంలో నితిన్ తమ్ముడు మూవీ చేస్తున్నారు. దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2025 ఆరంభంలో ఈ సినిమా రిలీజ్ అయ్యే అవకాశం ఉందంట.

దీని తర్వాత నితిన్ మూవీ ఎవరితో ఉంటుంది అనే విషయంలో రకరకాల పేర్లు ఇండస్ట్రీలో వినిపించాయి. బలగం సినిమాతో దర్శకుడిగా సూపర్ సక్సెస్ అందుకున్న కమెడియన్ వేణు తన సెకండ్ ప్రాజెక్ట్ కోసం హీరోల వేటలో ఉన్నారు. ఈ సినిమాని నితిన్ తో చేసే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. నిజానికి ఈ ప్రాజెక్ట్ కోసం ముందుగా వేణు నాచురల్ స్టార్ నానిని కలిశారు.నాని సరిపోదా శనివారం రిలీజ్ తర్వాత శ్రీకాంత్ ఓదేల దర్శకత్వంలో ఒక సినిమా చేయబోతున్నారు. అలాగే హిట్ 3 సినిమా స్క్రిప్ట్ వర్క్ జరుగుతోందంట. దీంతో పాటు సుజిత్ దర్శకత్వంలో ఒక మూవీ ఫిక్స్ అయ్యింది. ఈ చిత్రాలు అన్ని ఒకదాని తర్వాత ఒకటి చేసుకుంటూ వెళ్లాల్సి ఉంది. దీంతో డేట్స్ అడ్జస్ట్ చేయలేనని వేణుతో చేయాల్సిన సినిమాని నాని రిజక్ట్ చేశారు. నెక్స్ట్ విశ్వక్ సేన్ తో ఈ సినిమాని తెరకెక్కించాలని వేణు భావించారు.అయితే విశ్వక్ సేన్ కూడా మెకానిక్ రాకీ తర్వాత మరో మూడు సినిమాలు బ్యాక్ టూ బ్యాక్ లైన్ లో పెట్టారు. వీటిని కంప్లీట్ చేసాక కృష్ణ చైతన్య దర్శకత్వంలో మరో సినిమా చేయాల్సి ఉందంట. వీటిని కంప్లీట్ చేస్తేగాని వేణుకి విశ్వక్ సేన్ డేట్స్ ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. అయితే నితిన్ తమ్ముడు ఈ ఏడాదిలోనే పూర్తి కానుందని తెలుస్తోంది. తరువాత ఆయన చేతిలో పెద్ద ప్రాజెక్ట్స్ ఏవీ లేవు కాబట్టి బలగం వేణు చిత్రాన్ని స్టార్ట్ చేసే ఛాన్స్ ఉండనే మాట వినిపిస్తోంది.ఈ సినిమాని కూడా దిల్ రాజు నిర్మించబోతున్నారని తెలుస్తోంది. అయితే వేణు ఈ సారి బలగం లాంటి కంటెంట్ బేస్డ్ మూవీ కాకుండా కమర్షియల్ యాక్షన్ జోనర్ లో కథని సిద్ధం చేసుకున్నారంట. నితిన్ కూడా మంచి యాక్షన్ కథలతో సక్సెస్ అందుకోవాలని అనుకుంటున్నాడు.

ఇప్పటి వరకు అతనికి ఎంటర్టైన్మెంట్ కథల ద్వారానే సక్సెస్ వచ్చాయి. ఒక్క మాస్ బొమ్మ పడితే ఇమేజ్, మార్కెట్ కూడా పెరిగే ఛాన్స్ ఉందని నితిన్ భావిస్తున్నారని టాక్ వినిపిస్తోంది. అందుకే వేణు కథకి ఒకే చెప్పే ఛాన్స్ ఉందనే ప్రచారం నడుస్తోంది.